Re No. H 45 Estd 1925
GOLKONDA PATRIKA
HYDERABAD. Dn.

సంపుటి 9 : సంచిక 102
వేదీలు 4 : వెల 0-1-0
హైద్రాబాద్ : శనివారం
14-4-1956

తెలంగాణా జాతీయ దిన పత్రిక

గోలకొండ పత్రిక

సంపాదకులు: ఎన్. నరోత్తమరెడ్డి ఎం. ఏ:

100379

కోర్టులో మూర్ఛపోయిన శ్రీకిషన్

హైద్రాబాద్, ఏప్రిల్ 13

హైద్రాబాద్ రాష్ట్ర విభజనకు వ్యతిరేకించడాన్ని నవాలు చేస్తూ హైకోర్టులో బారిస్టర్ శ్రీకిషన్ పెట్టుకొన్న రిట్ పిటిషన్ నేడు దివిజన్ బెంచి ముందు తిరిగి విచారణకు వచ్చినప్పుడు గంటపేపు వాదించి 50 ఏండ్ల శ్రీ కిషన్ రెండుసార్లు అలసిపోయి కూర్చుండి పోయాడు. మూడోసారి మూర్ఛపోగా న్యాయమూర్తుల గదిలో ప్రాథమికచికిత్స చేయడం జరిగింది.

కాశ్మీర్ సమస్యపై పాకిస్తాన్ నాయకులతో తిరిగి చర్చలు

అవకాశమున్నట్లు ప్రధాని నెహ్రూ వివరణ

న్యూఢిల్లీ, ఏప్రిల్ 13

కాశ్మీర్ సమస్యా పరిష్కారానికి పాకిస్తాన్ నాయకులతో తిరిగి చర్చలు జరపడానికి తాను సిద్ధమేనని ప్రధాని నెహ్రూ నేడిక్కడ ప్రకటించారు. కాశ్మీర్ ప్రజలకు హాని లేని విధంగా, ఇండియా- పాకిస్తాన్ సంబంధాలను విషమింపజేయని విధంగా కాశ్మీర్ సమస్యను పరిష్కరించవలసి ఉన్నదని ఆయనన్నారు.

భారత ప్రధాని నెహ్రూ నేడు యిక్కడ రామలీలా గ్రౌండ్స్‌లో జరిగిన బ్రహ్మాండమయిన బహిరంగ సభలో ప్రసంగిస్తూ ఇటీవల కరాచీలో జరిగిన "సీటో" సమావేశములో కాశ్మీర్ సమస్య ప్రస్తావింపబడడాన్నిబట్టి బ్రిటన్, అమెరికా లాటి అగ్రరాజ్యాలు సైనిక విధానంలో కాశ్మీర్‌పట్ల శ్రద్ధను కలిగియున్నట్లు ద్యోతకమవుతున్నదన్నారు.

కాశ్మీర్ సమస్యపై ఇండియా వైఖరిని స్పష్టంచేస్తూ తాను లోకసభలో చేసిన ప్రకటన కాశ్మీర్, భారత పాకిస్తాన్ ప్రజలందరికీ ప్రయోజనకరమని శ్రీ నెహ్రూ అన్నారు.

గత సంవత్సరం ఇండియా వచ్చిన పాకిస్తాన్ నాయకులకు ప్రస్తుత కాశ్మీర్ వ్యవహారం పరిష్కారం నొందిందకుండా కాశ్మీర్ సమస్యకు ఒక పరిష్కారాన్ని ఆలోచించడానికి తాను సిద్ధపడిఉన్నట్లు చెప్పానని శ్రీనెహ్రూ వెల్లడించారు. కాశ్మీర్‌లోని మూడోవంతు భాగాన్ని పాకిస్తాన్ ఆక్రమించుకోవడం అక్రమమే అయినా 8 ఏండ్ల వివాదాన్ని అంతమొందించడానికి తానలా సూచించానని, అయినా పాకిస్తాన్ దాన్ని ఆమోదించలేదని శ్రీ నెహ్రూ అన్నారు.

తన 100 నిమిషాల ప్రసంగంలో అధికభాగం కాశ్మీర్ సమస్యకు వినియోగించిన ప్రధాని నెహ్రూ బాగ్దాద్ ప్యాక్టు 'సీటో'లలో పాకిస్తాన్ సభ్యత్వం, అమెరికా నుండి మిలటరీ సహాయాన్ని స్వీకరించడం వలన ఈసమస్యపై గత 7,8 సంవత్సరాలుగా ఉభయదేశాల మధ్య జరుగుతున్న చర్చలు విఫలపడిపోయినవని, యిప్పుడు క్రొత్తదృక్పథంలో ఈ సమస్యను చేపట్టవలసిన అవసరం ఏర్పడిందని శ్రీ నెహ్రూ అన్నారు.

కాశ్మీర్ గత కొద్ది సంవత్సరాలలో ఎంత అభివృద్ధిని సాధించినది. ప్రస్తుత పరిస్థితుల్ని కలత పరిచే ఎట్టచర్యా గైకొనడం తన అభిమతం కాదని ఆయనన్నారు.

అయితే కాశ్మీర్‌పై రాయబారాలకు స్వస్తి చెప్పలేదని ఈ ప్రశ్నను చర్చించడానికి తాను సిద్ధమేనని శ్రీ నెహ్రూ అన్నారు. దీర్ఘకాలం చర్చలు జరిగినా ప్లెబిసైట్‌ను జరిపించడానికి వలసిన ప్రారంభ విషయాలపై పాకిస్తాన్ ఒప్పందానికి రాలేక పోయిందని ఆయనన్నారు.

ఈ విషయమై భారత దేశానికి వ్యతిరేకంగా పాకిస్తాన్ పత్రికలు కావిస్తున్న దుష్ప్రచారాన్ని ఆయన ఖండించారు. భారతీయ పత్రికలు ఈ విషయమై ఉద్రేకపడి వ్రాయరాదని ఆయన విజ్ఞప్తి చేశారు.

పొరుగు దేశమైన పాకిస్తాన్‌లోని సామాన్య మానవునికి ఇండియాలోని మానవునికి ఎట్టి భేదమూ లేదని, అయితే పాకిస్తాన్ ప్రస్తుత నాయకులకు దేశ విప్లవకాలంలో శిక్షణ లభించలేదని చెబుతూ శ్రీ నెహ్రూ ఇమ్ము ప్రజాపరిషత్తును తీవ్రంగా విమర్శించారు. కాశ్మీర్ ప్రజలే రెండుజాతుల సిద్ధాంతం, ముస్లింలీగ్‌ను వ్యతిరేకించారని ఆయనన్నారు.

సైనిక కూటములు

నేడు బలమైన దేశాలు అణుబాంబు, హైడ్రోజన్ బాంబులిచ్చి కల్గిఉండటంవలన ఎక్కువగా సైనిక భావంలో ఆలోచిస్తున్నవని, నేడు ఈ ఆయుధాల ఉపయోగంవలన విషమస్యా తీరదని శ్రీ నెహ్రూ అన్నారు. బాగ్దాద్ ప్యాక్టు అరబ్ దేశాలను చీలదీసిందని ఆయనన్నారు.

ఈ విషయమై భారత దేశానికి వ్యతిరేకంగా పాకిస్తాన్ పత్రికలు కావిస్తున్న దుష్ప్రచారాన్ని ఆయన ఖండించారు. భారతీయ పత్రికలు ఈ విషయమై ఉద్రేకపడి వ్రాయరాదని ఆయన విజ్ఞప్తి చేశారు.

పొరుగు దేశమైన పాకిస్తాన్‌లోని సామాన్య మానవునికి ఇండియాలోని మానవునికి ఎట్టి భేదమూ లేదని, అయితే పాకిస్తాన్ ప్రస్తుత నాయకులకు దేశ విప్లవకాలంలో శిక్షణ లభించలేదని చెబుతూ శ్రీ నెహ్రూ ఇమ్ము ప్రజాపరిషత్తును తీవ్రంగా విమర్శించారు. కాశ్మీర్ ప్రజలే రెండుజాతుల సిద్ధాంతం, ముస్లింలీగ్‌ను వ్యతిరేకించారని ఆయనన్నారు.

సైనిక కూటములు

నేడు బలమైన దేశాలు అణుబాంబు, హైడ్రోజన్ బాంబులిచ్చి కల్గిఉండటంవలన ఎక్కువగా సైనిక భావంలో ఆలోచిస్తున్నవని, నేడు ఈ ఆయుధాల ఉపయోగంవలన విషమస్యా తీరదని శ్రీ నెహ్రూ అన్నారు. బాగ్దాద్ ప్యాక్టు అరబ్ దేశాలను చీలదీసిందని ఆయనన్నారు.

అణుబాంబులు

అణుబాంబులు, హైడ్రోజన్ బాంబుల ప్రయోగాల్ని పూర్తిగా విరమించాలని భారతదేశం భావిస్తున్నదని శ్రీ నెహ్రూ అన్నారు. ప్రపంచంలో శాంతి ఉండాలంటే అదిచాల అవసరం.

రాష్ట్రాల పునర్నిర్మాణం

రాష్ట్రాల పునర్నిర్మాణ సంఘ నివేదికపై ప్రభుత్వం గైకొన్న నిర్ణయాలకు వ్యతిరేకంగా దేశంలో వివిధచోట్ల చెలరేగిన కలతల్ని ప్రస్తావించి ఇది చాల విచారకరమన్నారు. కుల,మత, ప్రాంతీయ తత్వాల్ని విడనాడాలన్నారు. బొంబాయి నగరంపై గైకొనబడిన నిర్ణయం అంతిమమైనది కాదన్నారు.

కొత్త రాష్ట్రపు వివిధ సమస్యలు

హైద్రాబాద్, ఏప్రిల్ 13

ఆంధ్ర,తెలంగాణా ప్రాంతాలు లీనీకరింపబడి ఏర్పడే ఆంధ్ర-తెలంగాణరాష్ట్ర నిర్మాణం విషయంలో గల సాధారణ సమస్యలను గురించి హైద్రాబాద్ చీఫ్ సెక్రటరీ శ్రీ బి-బి-ఆర్. రావులో చర్చలు జరిపేందుకు ఆంధ్ర చీఫ్ సెక్రటరీ శ్రీ టి.పుల్లారెడ్డి యీవేళ కర్నూలు నుండి వచ్చారు.

ఉభయ చీఫ్ సెక్రటరీలు మొదట సెక్రటేరియటును ఇతర ప్రభుత్వ కార్యాలయాలను దర్శించారు. పిల్లవాడు ఉద్యోగస్థుల విభజన, కార్యాలయాలకు వలసినభవనాలు మున్నగు సమస్యలపై చర్చించారు- నగరంలోని కొన్ని కార్యాలయాలనుకూడ వారు చూశారు.

శ్రీపుల్లారెడ్డి రాష్ట్రాల పునర్నిర్మాణ వ్యవహారాల స్పెషల్ ఆఫీసర్ శ్రీ సి. శేషగిరిరావు గారిని కూడా కలిశారు-

ప్రస్తుతం ఆంధ్రప్రభుత్వ కార్యాలయాలు కర్నూలు, మద్రాసు, తదితర నగరాలలో నడుస్తున్నాయి కనుక హైద్రాబాద్‌లో తగిన అవకాశాలున్నట్లయితే అక్టోబరుకు ముందుగానే మద్రాసు కార్యాలయాలను హైద్రాబాద్‌కు తరలించేందుకు ఆంధ్ర ప్రభుత్వం తలపెట్టుతున్నట్లు తెలుస్తున్నది.

ఆంధ్ర, తెలంగాణా రాష్ట్రానికి ప్రస్తుత సెక్రటేరియటు భవనాలు చాలవు, కాగా ద్వితీయ పంచవర్ష ప్రణాళికలో కోటి రూపాయల వ్యయంచేసి కొత్త భవనాలను కట్టాలనికూడా తలంపు ఉంది.

ఐదేళ్లపాటు 'ఉస్మానియా'కు అనుబంధించి మరాట్వాడాకాలేజీల నిర్వహణ

ఇంజనీరింగ్ కళాశాల జాల్నాలోఏర్పాటవుతుందని శ్రీ ఎక్బోటే వివరణ

హైదరాబాదు, ఏప్రిల్ 13

రాష్ట్ర విభజన జరిగినప్పటికీ మరో అయిదు సంవత్సరాలవరకూ మరాట్వాడాలోని కళాశాలలన్నీ ఉస్మానియా విశ్వవిద్యాలయానికే అనుబంధించి పనిచేస్తాయని రాష్ట్ర విద్యామంత్రి శ్రీ ఎక్బోటే నిన్న జాల్నా స్టేషన్‌లో తనను కలిసిన పత్రికావిలేఖరులతో మాట్లాడుతూ తెలియబరిచారు.

అలాగే మరాట్వాడాలోని పాఠశాలల పరీక్షలన్నీ హయిద్రాబాదు సెకండరీ విద్యాబోర్డు ఆధ్వర్యాననే 5 సంవత్సరాలపాటు నిర్వహింపబడగలవట.

విద్యాశాఖ కృషిని సమీక్షిస్తూ శ్రీ ఎక్బోటే పోలీసుచర్యకు ముందు రాష్ట్రంలో 4500 పాఠశాలలుండే వనీ వాటిసంఖ్య ఇప్పుడు 13200కు పెరిగిందనీ తెలిపారు. విద్యాబోధన విద్దూలో కాక మాతృభాషలోజరుగుతున్నది. ప్రాథమికోన్నత పాఠశాలలు, 18 ప్రాథమికోన్నత పాఠశాలలు, 4 గ్రాడ్యుయేట్ల ట్రెయినింగ్ కాలేజీలు రాష్ట్రంలో నిర్వహింపబడుతున్నాయి.

ప్రభుత్వం సాంకేతిక విద్యను ప్రోత్సహించదలుస్తున్నట్లు ఎక్బోటే తెలిపారు. తదనుసారంగా లాతూర్‌లోని పూరన్‌మల్ లాహోటీ కాలేజీకి రు- 75 వేలు మంజూరయ్యాయి. పర్భణీలోని అగ్రికల్చరల్ స్కూలు వచ్చే ఏడాదికి సంపూర్ణ ప్రతిపత్తిగల కాలేజీగా అభివృద్ధి చెందింపబడగలదు- ఇందుకు 10 లక్షలు వ్యయిమవుతుంది. కేంద్రప్రభుత్వం స్థాపించదలుస్తున్న ఇంజనీరింగు కళాశాలల్లో ఒకటి హయిద్రాబాద్ రాష్ట్రానికి లభిస్తుంది. మిలటరీ బారక్స్‌ఉండంలో కావలసినంత చోటు ఉన్నందున ఆ ఇంజనీరింగు కళాశాల జాల్నాలో ఏర్పాటవుతుందని శ్రీ ఎక్బోటే వెల్లడించారు.

మరాట్వాడాలో మెడికల్ కాలేజికూడా స్థాపిస్తారని తర్వాత మరాట్వాడా లీగల్ విద్యా సంఘం వారు ఒక లాకళాశాల ఏర్పాటుకు వర్తమానిస్తున్నారని కూడా ఎక్బోటే వివరించారు.

తాత్కాలిక వైస్-ఛాన్సలర్

హైదరాబాదు, ఏప్రిల్ 13

ప్రభుత్వం నేడొక ప్రకటనలో అమెరికాకు బయలుదేరి వెళ్లిన వైస్-ఛాన్సలర్ డా॥ సూరిభగవంతంగారు తన అధికారాలలో కొన్ని ఆర్ట్సుకళాశాల ప్రిన్సిపాల్ బ్రా॥ దొరైస్వామికి యిచ్చినారని పేర్కొన్నది. డా॥ భగవంతం కాలిఫోర్నియాలో తిరిగి ఇండియా చేరుకొంటారు.

ప్రభుత్వ ఫ్యాక్టరీల్లో అధికోత్పత్తి సాధన

సింద్రి, పింప్రి, రూపనారాయణపూర్, ఢిల్లీల్లోని వ్యవస్థల వివరాలు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 13

ప్రభుత్వ ఉత్పత్తిశాఖ నిర్వహణలోనున్న సింద్రిలోని ఫెర్టిలైజర్ ఫ్యాక్టరీ, పింప్రిలోని పెన్సిలిన్ ఫ్యాక్టరీ, రూపనారాయణపూర్‌లోని టెలిఫోన్ కేబుల్ ఫ్యాక్టరీ లందు ప్రథమ పంచవర్ష ప్రణాళికా వ్యవధిలో ఉత్పత్తి టార్గెట్లకు మించి ఉన్నట్లు నేడు వెల్లడించబడింది. వివరాలివి:

సింద్రి ఫెర్టిలైజర్ ఫ్యాక్టరీ: ఏడాదికి 320 వేలటన్నుల అమ్మోనియం సల్ఫేటు ఉత్పత్తి కావలసి ఉండగా 1955-56 లో 326073 టన్నులు ఉత్పత్తి అయింది.

పెన్సిలిన్ ఫ్యాక్టరీ. 1955 లో ప్రయోగోత్పత్తి ప్రారంభించింది. సరైన ఉత్పత్తి గత ఆగస్టులో మొదలైంది. ప్రణాళికాంతానికి అప్పటి నుండి 6-4 మిలియన్ మెగా యూనిట్లు సామగ్రి ఉత్పత్తి అయింది. టార్గెట్ 4.8 మిలియన్ మెగాయూనిట్లుమాత్రమే- 1956 ఫిబ్రవరిలో ఫ్యాక్టరీ ఏడాదిఉత్పత్తి టార్గెట్ 9 మిలియన్ మెగా యూనిట్లనుకూడా మించింది. ప్రస్తుత ఉత్పత్తి రేటు ప్రకారం ఏడాది ఉత్పత్తి 12 నూర మిలియన్ మెగా యూనిట్లవుతుంది.

కేబుల్ ఫ్యాక్టరీ: 1955-56 లో ఉత్పత్తి, అనలుయిడాదికి 510 మైళ్ళ కేబుళ్ళయితే 525 మైళ్ళ కేబుళ్ళు లెక్కవచ్చింది. టారెట్ మాత్రం 469 మైళ్ళ కేబుళ్ళే.

డి.డి.టి. ఫ్యాక్టరీ (ఢిల్లీ): జనవరి ఉత్పత్తి 35.7 టన్నులు, ఫిబ్రవరిలో 36.1, మార్చిలో 40 టన్నులు.

ఇక ద్వితీయ ప్రణాళికలో సింద్రి ఉత్పత్తి 10 కోట్ల విస్తరణ పథకములో 60 శాతం అధికం కాగలదు. పెన్సిలిన్ ఉత్పత్తి కూడా 25 మిలియన్ మెగా యూనిట్లు కాగలదు. పింప్రి ఫ్యాక్టరీ ఏడాదికి పన్నెండు మైళ్ళ కేబుళ్ళు తయారుచేయనున్నది. ఇప్పటి డి.డి.టి ఫ్యాక్టరీ ఏడాదికి 100 టన్నుల ఉత్పత్తిచేస్తుంది. 1400 టన్నుల ఉత్పత్తి ఉండే మరో డి.డి.టి. ఫ్యాక్టరీ తిరుకొచ్చిన్‌లోని అల్వాయిలో ఏర్పాటు కాబోతున్నది.

కౌలుదారీచట్ట సవరణ

మండలిలో ప్రభుత్వం ఆమోదం

శాసనసభలో అనధికారతీర్మానంపై చర్చ

హైదరాబాదు, ఏప్రిల్ 13

కౌలుదారీ మరియు వ్యవసాయ భూముల చట్టంలోని సెక్షన్ 38 (ఇ), 53 (సి) సెక్షన్లను వెంటనే రాష్ట్రమంతటా అమలు జరపాలని సిఫార్సుచేసే అనధికార తీర్మానంపై నేడు రాష్ట్ర శాసనసభ చర్చ జరిపింది.

ఈ సెక్షన్లు ప్రస్తుతం ఖమ్మం, వరంగల్ జిల్లాలోనూ, వరంగల్ జిల్లా ములుగు తాలూకాలోనూ అమలు పరచబడుతున్నవి.

అందు 38 (ఇ) రక్షిత కౌలు వార్లను వారు సేద్యంచేసే భూముల యజమానులుగా పరిగణిస్తుంది. 53 (సి) అదనపు భూమి లేక సరిగా నిర్వహింపబడని లేక సేద్యంచేయబడని భూమిని ప్రభుత్వం వశపర్చుకోవడానికి అవకాశ మిస్తుంది.

ఈ తీర్మానాన్ని గత అనధికార తీర్మానాల రోజున శ్రీ బి.డి. దేశ్‌పాండే (పి.డి.ఎఫ్.) ప్రతిపాదించారు. చర్చ నేడు పూర్తికాలేదు. తరువాతి అనధికార తీర్మానాల రోజున కొనసాగింపబడుతుంది.

రక్షిత కౌలుదార్లు యింతవరకు తమ కౌలుదారీ హక్కుల్ని వదులుకొన్నట్లు చేసిన పత్రాలన్నీ రద్దుచేయబడాలని, అట్టి ఒప్పందానికి కౌలుదారు ఆమోదిస్తేనేగాని వాటిని యికముందుజరుగనీయరాదనిఅతీర్మానం కోరుతున్నది-

1952 నుండి జరిగిన కమతాల విభజనను అక్రమమని ప్రకటించాలని, నిజంగా ఆస్తి విభజన జరిగిన కేసులన్నిమాత్రమే మినహాయించాలని ఈతీర్మానం కోరుతున్నది.

ప్రతిపక్ష సభ్యులు ఈ తీర్మానాన్ని బలపరుస్తూ భూస్వాములు గరిష్ఠ పరిమితినిర్ణయించుండి తప్పించుకోవడానికి గాను భూముల్ని విభాగిస్తున్నారని ఆరోపించారు. కౌలుదార్లు బేదఖలీ చేయబడుతున్నారు.

ఆయుల్ల లక్ష్మీనరసింహారెడ్డి, కె.ఎల్. నరసింహారావు, కె. రామచంద్రారెడ్డి, శ్రీపతిరావు కదం, వామనరావు దేశ్‌ముఖ్ తీర్మానాన్నిబలపరుస్తూ ప్రసంగించారు-

హైద్రాబాద్ కౌలుదారీమరియు వ్యవసాయ భూములచట్ట అంశాలను అమలుజరిపేపని జేబాయిందబడిన జిల్లా ఉద్యోగులు కౌలుదారీ వ్యతిరేక విధానాన్ని అనుసరిస్తూ భూస్వాములకు సహకరిస్తున్నారని ప్రతిపక్ష సభ్యులు ఆరోపించారు-

శ్రీ జి-ఎస్- మోరె(కాం)ప్రసంగిస్తూ ఈచట్టాన్ని రాష్ట్ర మంతటా విస్తరింపజేయడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు- దీనిని జయప్రదంగా అమలు జరపడంతో సభ్యులంతా ప్రభుత్వానికి సహకరించాలి-

శ్రీ జి-శ్రీరాములు (కాం) కౌలుదార్లు భూస్వాములకు నష్టపరిహారాన్ని చెల్లించలేరని, ఈచట్టంనుండి కౌలుదార్లు లాభంపొందాలంటే ఎక్కువ పరపతి సౌకర్యాలనుకలిగించాలనీ అన్నారు-

ల్యాండ్ కమీషన్ అధ్యక్షుడు శ్రీ ముందుముల నర్సింగరావు ప్రసంగిస్తూ ప్రతిపక్షాలు ఈ చట్టం అంశాలను రాష్ట్రమంతటా అమలు జరుపాలని ముందుకురావడం తనకెంతో సంతోషాన్ని కలిగిస్తున్నదన్నారు. దీనినిబట్టి 38 (ఇ) మరియు 53 (సి) సెక్షన్ల అమలువలన కలిగేఫలితాలను ప్రతిపక్షం గుర్తించినట్లు అవగాహనమవుతుంది.

1958 నాటికి ఈ అంశాల్ని మొత్తంరాష్ట్రానికి విస్తరింపజేయడానికి ఏర్పాటు జరిగిందని ఆయనన్నారు. వచ్చేమాసం గుల్బర్గా జిల్లాలో ఒకభాగానికి వీటిని అమలుజరపనిర్ణయించబడింది. ఈ సంవత్సరమే నల్లగొండ, ఆదిలాబాద్, పర్భని జిల్లాలలో దీన్ని అమలుజరపనిశ్చయించబడింది, ఉద్యోగుల కొరత మున్నగు కారణాల వలన కొన్నియిబ్బందులు కలుగుతున్నవన్నారు. అయినా నూతన రాష్ట్రంలో కూడ ఈ చట్టంలోని కొన్ని అంశాలను అమలు జరపాలన్నారు.

ఈ చట్టం వచ్చిన తరువాత అనేక బేదఖలీలు, భూమి విభాగాలు జరిగినవని శ్రీ నరసింగరావు అంగీకరించారు. అయితే ఈ ప్రయోగం అస్వతీయమైనదని, ప్లానింగ్ కమీషన్ కూడ ఈ చట్టం పనిచేసే విధానాన్ని పరిశీలించ కుతూహల పడుతున్నదని ఆయనన్నారు.

శ్రీ లింబాజీ ముక్తాదీ, శ్రీరుతి ఆశాతాయ్ నాయ్యూరేకూడా ప్రసంగించారు.

కౌల్పులకు బదులు మరో పద్ధతి

న్యూఢిల్లీ, ఏప్రిల్ 13

దౌర్జన్యకర పరిస్థితులలో కౌల్పులకుబదులు మరేదైనా సమర్థవంతమైన విధానాన్ని అనుసరించడానికి తాను తీవ్రంగా ఆలోచిస్తున్నానని నిన్న లోకసభలో పండిత పంత్ వెల్లడించారు.

అలాంటిపద్ధతి తనకేమీ తోచడం లేదనీ, సభ్యులు తగురీతి నాలోచించి సలహా లివ్వవలసిందనీ పంత్ కోరారు.

మాజాగ్రత్తలు సడలుతా యనుకోడం పొరబాటు

'శత్రుదేశాల' నుద్దేశించి నికితాక్రుశ్చేవ్ ప్రసంగం

మాస్కో, ఏప్రిల్ 13

సోవియట్ రష్యాప్రభుత్వం ఏమాత్రం తమ జాగ్రత్తలను సడలిందదనీ భద్రతాచర్యలను బలహీనపరచబోదనీ కమ్యూనిస్టుపార్టీ ప్రధాన కార్యదర్శి నికితాక్రుశ్చేవ్ బుధవారంనాడు క్రెమ్లిన్‌లో యువ నిర్మాతల సమావేశంలో ప్రసంగిస్తూ హెచ్చరించినట్లు టాస్ వార్తాసంస్థ వెల్లడించింది. మన జాగ్రత్తలు సడలుతాయనీ, ప్రభుత్వరక్షణ చర్యలు బలహీనపడుతాయనీ మన శత్రువులు వాంఛిస్తున్నారనీ అది ఎన్నటికీజరగదని క్రుశ్చేవ్ అన్నాడు. ప్రోవిసేరియట్ అప్రమత్తతతోఉండి కార్మిక తరగతులనాయువప్లవం ద్వారా సాధించిన విజయాలను పరిరక్షించాలని క్రుశ్చేవ్ కోరాడు. కమ్యూనిజమూ, కాపిటలిజాలమధ్య పోటీలోప్రపంచ విజయం సోవియట్ యూనియన్ సోషలిస్టువర్గానికి లభించక తప్పదని క్రుశ్చేవ్ పేర్కొన్నాడు.

దేశాభివృద్ధి కార్యక్రమంలో ఇంకా సరిగా అభివృద్ధిచెందని దూర ప్రాంతాలున్న ఆసియా రిపబ్లికుల వాటాలు వాటికి చెందినంతవరకూ మాస్కో, లెనిన్‌గ్రాడ్, మొదలైన పెద్దనగరాల్లో కొత్త పరిశ్రమలు స్థాపింపబడవని క్రుశ్చేవ్ వెల్లడించాడు. మాధ్యమిక విద్య లభించినంతమాత్రాన కాయకష్టంచేయడానికి అంగీకరించదని తత్వానికిదిగుకున్న సోవియట్ యువజనుల నాతడు మందలించాడు కూడా. చదువువచ్చినంతమాత్రాన కాయకష్టం చేయకపోతే ఫ్యాక్టరీల్లో, సమష్టి క్షేత్రాలలో మీరు పనిచేస్తారనుకున్నాను అని క్రుశ్చేవ్ ప్రశ్నించాడు.

క్రుశ్చేవ్ ఉపన్యాసాన్ని హర్షధ్వానాలతో అభినందించినట్లు టాస్ వార్తాసంస్థ భోగట్టా.

(శేష పేజీ చూడుడు)

విస్తృతమహాంధ్ర సారస్వత పరిషత్తు

తెలుగు సంస్కృతిసంఘం ఉగాదిగోష్ఠిలో ముఖ్యమంత్రి విజ్ఞప్తి: నాటకశాలా నిర్మాణానికి సంకల్పం

(సూ. విలేఖరి)

హైద్రాబాద్, ఏప్రిల్ 13

దుర్ముఖి సంవత్సరాదినాడు ఆంధ్ర-తెలంగాణ రాజధానీ నగరమయిన హయిద్రాబాదు నగరంలో అఖిలాంధ్ర సారస్వత ప్రాతినిధ్యం వహించే విస్తృతపరిషత్తునొకదాన్ని స్థాపించాలనీ- దేశంలో పేరెన్నికగన్న తెలుగు నాటకరంగాన్ని పరిపోషించే నిమిత్తం త్వరలో నగరమందు నాటకప్రదర్శనశాల నిర్మాణమునకు పూనుకోవాలనీ తెలుగు సంస్కృతిసంఘం ఆధ్వర్యాన జరిగిన ఉగాదిగోష్ఠి సందర్భంగా సంకల్పింపబడింది.

ఈ గోష్ఠికి పి-సి-సి- అధ్యక్షులు, తెలుగుసంస్కృతిసంఘం అధ్యక్షులు మన శ్రీ బె.వి. నరసింగరావుగారు అధ్యక్షత వహించారు.

మొదట శ్రీ బి- మాధవ శర్మగారు అఖిలభారతవంశాంగసంఘం నిశ్చారుసుల ననుసరించి గుణిం చిన దుర్ముఖినామ సంవత్సర పంచాంగ శ్రావణ కార్యక్రమం సాగింది.

తెలుగు సంస్కృతిసంఘం నాట్యశాఖకు వ్యవసాయమంత్రి డా॥ఎం. చెన్నారెడ్డిగారు, సాహిత్య శాఖకు ముఖ్యమంత్రి డా॥ బి. రామకృష్ణారావుగారలు ప్రారంభోత్సవాలు జరిపారు.

నాటక ప్రదర్శనశాల

తెలుగు సంస్కృతి సంఘం తరఫున నాట్యశాఖ ప్రారంభోత్సవ ప్రస్తావన కావిస్తూ శ్రీ వి.రామ్మూర్తి 'రేము' నగరంలో నాటకప్రదర్శనశాలలోటును వెల్లడించారు.

మంత్రి డా॥ ఎం. చెన్నారెడ్డిగారు తమ ప్రారంభోప న్యాసంలో హైద్రాబాద్ నగరంలో సమీకృతి కృషిలో ఒక నాటకశాల నిర్మాణానికి పెనుకటినుండీ జరుగుతూ వచ్చిన కృషిని వివరించారు. నగరంలో వివిధ వ్యవస్థలు- ఆంధ్ర యువతీమండలి, స్టాన్లీ గర్ల్స్‌స్కూలు మున్నగునవి- తమతమ నాటకశాలల భవనాలను ఏర్పాటు చేసుకున్నాయనీ అయినా ఒక సమీకృత కృషి జరుగకపోవడం వల్ల లోటు లోటుగానే కనపించగలదనీ ఆయన పేర్కొన్నారు. ఎగ్జిబిషన్ కమిటీవారు ఒక ఓపెన్‌ఎయిర్ థియేటర్, దానికి అనుబంధించే నాటకశాలల నిర్మాణానికి కొంత ధనాన్ని కేటాయించి ఉంచిన విషయాన్ని మంత్రి చెన్నారెడ్డిగారు బయల్పరుస్తూ కనీసం 5 లక్షల వ్యయంతోనైనా సుశాశ్వతమైన నాటకశాలను ముకోటి ఆంధ్రుల కేంద్రస్థానమైన హైద్రాబాద్‌లో నిర్మించవలసిన అవశ్యకతను నొక్కివక్కాణించారు.

మంత్రి చెన్నారెడ్డిగారు ఉగాది శుభాకాంక్షలను సభికులకు అందజేశారు.

విస్తృత మహాంధ్ర పరిషత్తు

ముఖ్య మంత్రి డా॥ బూర్గుల రామకృష్ణారావుగారు తెలుగు సంస్కృతి సంఘం సాహిత్య శాఖకు ప్రారంభోత్సవం కావిస్తూ అఖిలాంధ్రకు ప్రాతినిధ్యం వహించగల విస్తృత మహాంధ్రసారస్వత పరిషన్నిర్మాణాన్ని అభిమానించారు. ఉన్నట్టూ ఆంధ్రులు పేర్వేరు భాగాలలో పేర్వేరు రీతుల కృషి సాగించారు కాబట్టి అనేక సారస్వతసంఘాలు ఏర్పడి పనిసాగించాయని యిప్పుడందరూ ఏకమైన తరుణంలో మహాంధ్ర సారస్వతపరిషత్తు రూపొంది ఆంధ్రసారస్వత పరిపాలన, పరిరక్షణలకు పూనుకోవాలనీ అందుకు సహృదయులంతా ఆలోచించవలసిందని ముఖ్య మంత్రి విజ్ఞప్తిచేశారు. తెలంగాణాలో ఆంధ్ర సారస్వత పరిషత్తు చేస్తున్న కృషి నాయిన ఆగడించారు. ఉగాదినాడు సంకల్పాలు చేసుకోడంవల్ల ప్రధానమేగాని ఆసంకల్పపరంపరార్థికి సంపూర్ణకృషి జరుపవలసిన ఆవశ్యకతను నొక్కివక్కాణించారు.

ముఖ్య మంత్రి తెలియజేశారు. ఈసందర్భంలో ఆయిన రాజకీయాలే మానవ జీవిత పరాకాష్ఠ కాదన్నారు. యిర్ముఖినామ సంవత్స

పాకిస్తాన్ సమీక్షిత రాష్ట్రపతి

మంత్రివర్గంలో పార్టీల ప్రాతినిధ్యం

కరాచీ, ఏప్రిల్ 13

పాకిస్తాన్ సమీక్షిత రాష్ట్రపతి ఇస్కందర్ మీర్జా నేడు తన మంత్రివర్గంలో పార్టీల ప్రాతినిధ్యం కలిగివుండేటట్లు చర్యలు తీసుకొన్నారు.

ఆయన ఆదేశాలమేరకు ప్రధాని చౌధరీ మహమ్మద్ అలీ తన మంత్రివర్గంలో ఆ పార్టీ ప్రాతినిధ్యం కలిగివుండేటట్లు చర్యలు తీసుకొన్నారు.

ఉగాదినాడు ఎస్.ఆర్.బిల్లుకు ఆమోదం

పేరు 'ఆంధ్రప్రదేశ్' అను సవరణకు రాష్ట్ర అసెంబ్లీ అంగీకారం

బొంబాయి సమస్యపై ప్రతిపక్ష సవరణలు గెలిచిన వైనం

హైద్రాబాద్, ఏప్రిల్ 13

హైద్రాబాద్ రాష్ట్ర శాసనసభలో నిన్న - తెలుగు ఉగాది నాడు- ఆంధ్ర - తెలంగాణ రాష్ట్రాన్ని ఆంధ్ర ప్రదేశ్ అని పిలువాలన్న సవరణ నోటిపోటుద్వారా ఆమోదింపబడింది. ఒక్కరుమాత్రం ఈ సవరణను వ్యతిరేకించారు. తర్వాత బొంబాయిని కేంద్ర పాలితప్రాంతం చేయాలన్న క్లాజు 8 ని బిల్లు నుండి తొలగించాలన్న ప్రతిపక్ష సవరణకూడా 29 ఓట్ల మెజార్టీతో ఆమోదింపబడి ప్రభుత్వ పక్షం ప్రథమ పర్యాయంగా వీగిపోవడం సంభవించింది.

ఆంధ్ర- తెలంగాణ పేరుకుబదులు ఆంధ్రప్రదేశ్ పేరునవరణగా పొగపుల్లారెడ్డి (కాం), వి-డి- దేశపాండే (పి-డి-ఎఫ్) ప్రతిపాదించారు-

బొంబాయి సమస్య

బొంబాయి సమస్యను గురించిన సవరణలను వ్యతిరేకించవలసిందిగా కర్ణాటక, తెలంగాణా సభ్యులకు కాంగ్రెసు శాసనసభాపక్షం ఆదేశమిచ్చింది. మంత్రులు డి-జి-బింబూ ఎక్బోటే, వినాయకరావు గారలు తదితర మహారాష్ట్రసభ్యులు 37మంది తటస్థంగా ఉండడానికి కూడా అనుమతింపబడింది.

బొంబాయికి సంబంధించిన సవరణను ఉపసంహరించుకోవలసిందిగా విజ్ఞప్తి చేస్తూ ముఖ్యమంత్రి డా॥ రామకృష్ణారావుగారు హైద్రాబాద్ శాసనసభలోని మహారాష్ట్ర సభ్యులు మౌనంగాఉండి సమస్యను కేంద్ర నాయకుల నిర్ణయానికేనదిలితే మహారాష్ట్రులకు సముచితన్యాయం కలుగగలదని అభిప్రాయం వెల్లడించారు. మధ్యప్రదేశు, బొంబాయి శాసనసభలో ఈవిషయమైనవరణలుఆమోదించనప్పుడు హైద్రాబాద్ శాసనసభ కూడా మౌనంగా ఉండుకోండి, మంచిదని ఆయనసూచించారు. అధ్యక్షులు ఇదివరలో చెప్పినట్లే ఇప్పటికీ అదే అభిప్రాయం తనకుఉందని అంటూ ముఖ్యమంత్రి వ్యక్తిగతంగా తాను బొంబాయి మహారాష్ట్రం చేరాలనే భావిస్తున్నానన్నారు.

కొత్తరాష్ట్రం సవరణ ఓట్లు 13

ప్రతిపక్షంవారు కొత్తరాష్ట్రంగా ఆంధ్ర - తెలంగాణాను పరిగణిస్తూ బిల్లులో సవరించాలని తెచ్చిన ప్రతిపాదనకు వి. డి. దేశపాండే డివిజన్‌కోరగా అనుకూలంగా 68 ఓట్లు ప్రతికూలంగా 17 ఓట్లువచ్చి సవరణ వీగిపోయింది.

ఈ సవరణకు ముఖ్యమంత్రిసమాధానమిస్తూ ఆంధ్ర - తెలంగాణాను కొత్త రాష్ట్రంగా ఆమోదించాలని సవరిస్తే బిల్లు స్వరూపమే మారవలసి వస్తుందనీ తనఅధికార తీర్మానంలో ఏర్పడే రాష్ట్రం కొత్త రాష్ట్రమైతే ఏవేవి అవసరమో అవన్నీ చేర్చాను గనుక బిల్లుకు సవరణ అనవసరమనీ వివరించారు.

మైసూరుపేరు మార్పుకుఓటమి

కొత్తమైసూరు రాష్ట్రాన్ని కర్నాటక రాష్ట్రమని పేరు మార్చాలన్న సవరణ కూడా అనుకూలంగా 69 ఓట్లు ప్రతికూలంగా 91 ఓట్లువచ్చి వీగిపోయింది. మంత్రి మేల్కోటేతో పాటు 6 గురు కాంగ్రెస్‌వారు తటస్థంగా ఉన్నారు. ముఖ్యమంత్రినవరణను వ్యతిరేకిస్తూ పరస్పర సంప్రదింపులతో మన కేంద్ర నాయకులు నిర్ణయించిన పేరును మార్చడం తగదనీ అయినా సభవారు తమ అభిప్రాయం తెలుపవచ్చునని అన్నారు.

ఎన్నికల సవరణ

తర్వాత మొత్తం ఆంధ్ర - తెలంగాణ రాష్ట్రమంతటా వచ్చే జనరల్ ఎన్నికలలో ఎన్నికలు జరపాలన్న ప్రతిపక్ష సవరణ అనుకూలంగా 56 ఓట్లు ప్రతికూలంగా 93 ఓట్లువచ్చి ఓడిపోయింది.

తర్వాత బొంబాయి నగరాన్ని థాణాజిల్లాను మహారాష్ట్రలో చేర్చాలన్న ప్రతిపక్ష సవరణ కూడా 56 గురు కాంగ్రెస్‌సభ్యులతాటస్థ్యం 69మంది అనుకూల్యం 61 మంది వ్యతిరేకుల్యంతో నిన్న రాష్ట్ర శాసనసభలో ఆమోదింపబడింది.

ఎగువ శాసన సభ

మహారాష్ట్ర, ఆంధ్ర-తెలంగాణా రాష్ట్రాలకు ఎగువ శాసనసభ ఉండాలన్న సూచన (ముఖ్యమంత్రి తీర్మానంలోనిది) 93 ఓట్లు అనుకూలంగా 56ఓట్లు ప్రతికూలంగా పొంది విజయం కాంచింది.

ఎస్. ఆర్. బిల్లు చర్చ

వివరాలు

నిన్న ఎస్. ఆర్. బిల్లును ఆమోదించినరాష్ట్రశాసన సభఆరురోజుల పాటు 30గంటల వ్యవధిని బిల్లుపై చర్చకు వినియోగించింది. 40 మంది చర్చలో పాల్గొన్నారు. 80 సవరణలు ప్రతిపాదింపబడ్డాయి-

ముఖ్య మంత్రి తీర్మానంలో నూచింపబడినట్లు ఆంధ్ర-తెలంగాణ రాష్ట్ర హైకోర్టు రాజధాని హైద్రాబాద్‌నగరంలోనే ఉండాలనీ, మహారాష్ట్ర, ఆంధ్ర- తెలంగాణాలకు ఎగువ శాసనసభలుండాలనీ, ఆంధ్ర తెలంగాణా అసెంబ్లీకి ఎన్నికయ్యే తెలంగాణ శాసనసభ్యులకు 5 సంవత్సరాల శాసన పదవి ఉండాలనీ, భాషావాద మైనారిటీలకు ప్రత్యేక సౌకర్యాలు ఉండాలనీ శాసనసభ తీర్మానించింది.

ముఖ్యమంత్రి ప్రసంగం

నిన్న రాష్ట్రశాసనసభలో క్లాజువారీ ఎస్.ఆర్.బిల్లు చర్చకు సమాధానమిస్తూ ముఖ్య మంత్రి రామకృష్ణారావుగారు మహారాష్ట్రకు ప్రత్యేక హైకోర్టుఉండాలని కోరారు. సరిహద్దు వ్యవహారాల పరిష్కారానికై సరిహద్దు నిర్ణాయక సంఘం ఏర్పాటు కావాలన్న సవరణను ఆయన ఆమోదించారు- జోనల్ కౌన్సిళ్ళ ఏర్పాటును ముఖ్య మంత్రి సమర్థించారు. అవి అవసరమని కూడా ఆయన అన్నారు- ఉద్యోగస్తుల విషయంలో కేంద్ర హోంశాఖ ఇచ్చే ఆదేశాలనుఅన్ని రాష్ట్రాలూ అమలు పరచవలసి ఉంటుందనీ కేంద్రం విధానం సంబంధించినంతవరకూ రిట్రెంచిమెంటుకు అవకాశం లేనట్లే భావిస్తున్నదనీ ముఖ్యమంత్రి తెలిపారు. ఆంధ్ర-తెలంగాణా పేరు విషయమై ముఖ్యమంత్రి తానేమీ చెప్పదలుచుకోలేదనీ తమ పార్టీలోనివారే ఒకరు సవరణ తెచ్చినప్పుడు అందరిపట్లస్వేచ్ఛాభావంతో ఉండదలచిన తాను దానిని అణచదలచలేదనీ అన్నారు.

చర్చ సందర్భంలో ముఖ్యమంత్రి ప్రతిపక్ష నాయకుడు శ్రీ దేశపాండే ఆరోపణలను ఖండిస్తూ రెండుసార్లు తీవ్రంగా మాట్లాడారుకూడా. పార్టీ నాయకునిగా తాను ఎలాంటి జాగ్రత్తతో ప్రవర్తించాలో తన పనియేమిటో తనకు తెలుసుననీ ప్రతిపక్ష నాయకుడు తన బాధ్యతలు పనుల విషయంలో జోక్యం కలిగించుకోనవసరంలేదనీ ముఖ్యమంత్రి సుందరించారు. బొంబాయి సమస్యను గూర్చిన చర్చ సందర్భంలో యీ సుందరింపులు జరిగాయి.

(ఎ-ఎస్-ఎస్)

హైదరాబాద్‌లో బొంబాయి సత్యాగ్రహం

సత్యాగ్రహుల జట్టుల అరెస్టు

హైద్రాబాద్, ఏప్రిల్ 13

నాందేడ్ కమ్యూనిస్టు పార్టీకార్యదర్శి బాబూరావు పాలింకర్ నాయకత్వాన ఆరుగురు సత్యాగ్రహుల జట్టు నిన్న నాంపల్లివద్దగల పబ్లిక్ గార్డెన్స్ గేటు సమీపంలో అరెస్టు కావింపబడింది.

బొంబాయిని కేంద్రపాలిత ప్రాంతంగా కేంద్రం నిర్ణయించినందుకు నిరసనగా ప్రారంభమైన సత్యాగ్రహ సందర్భంలో ఇది అరెస్టయిన రెండవ జట్టు.

ఈసత్యాగ్రహం బుధవారంనాడు ప్రారంభించబడింది. మొన్న ఒకజట్టు మొన్న నే అరెస్టయింది.

సైనిక సహాయం కార్మికుల కిష్టంలేదు

అమెరికా కార్మిక నాయకుడు వాల్టర్ రూథర్ స్పష్టీకరణ

హైద్రాబాద్, ఏప్రిల్ 11

బెంగుళూరునుండి బొంబాయి వెళ్లు మార్గ మధ్యమున హైదరాబాదులో ఈఉదయము ఆగిన అమెరికా కార్మికుల నాయకుడు వాల్టర్ పి. రూథర్‌కు, ఐ. ఎన్. టి. యు. సి. అనుబంధ కార్మిక సంఘాల ప్రతినిధులు "భారత-అమెరికాల స్నేహం వర్ధిల్లాలి" అని నినాదములు చేస్తూ ఘనస్వాగతం ఇచ్చారు. రూథర్ గాంధీటోపీ ధరించియున్నారు. పూలమాలలతో మునిగిపోయిన రూథర్ తన కృతజ్ఞతను జైహింద్ అంటూ తెలిపారు. రూథరుకు విమానాశ్రయములో కార్మిక శాఖ మంత్రి డా॥ జి. ఎస్. మేల్కోటే, ఉపమంత్రి శ్రీ ఎమ్. ఎస్. రాజలింగం, ఎంప్లాయిమెంటు ఎక్స్ఛేంజి డైరక్టరు శ్రీ టి. శేషాచారి, ఐ. ఎన్. టి. యు. సి. అధ్యక్షుడు శ్రీ జి. అంజయ్య స్వాగతం ఇచ్చారు.

రూథర్ కార్మికులను ఉద్దేశించి ప్రసంగిస్తూ తాను భారతదేశమును గురించి తెలిసికొనుటకు వచ్చానని, తానుతిరిగిఅమెరికావెళ్ళిన తరువాత, ఈరెండు గొప్ప దేశముల స్నేహ సంబంధములను పెలకొల్పుటకు తగు సహాయము చేసెదనని అన్నారు. ఈ రెండు దేశములు కూడా కలోనియలిజమును, ద్వేషించి స్వాతంత్ర్యప్రియ ప్రజలను బలపరచుచున్న దేశములేనని ఆయన చెప్పారు. చాల కొద్ది కాలములోనే గోవా భారతదేశములో కలిసిపోవచ్చునని, ఆవిషయంలో తనకు ఏవిధమైన అనుమానము లేదని ఆయన అన్నారు. భారత దేశమునుంచి ప్రపంచానికి మహాత్మాగాంధీ ఎట్లులభించాడో అట్లే అమెరికానుండి అబ్రహామ్ లింకన్ లభించాడని ఆయన పేర్కొన్నారు. ప్రపంచ ప్రజలు కనుక వారిద్దరి అడుగు జాడలలో నడచినట్లయితే ప్రశాంతి కోసొల్లగా లభించగలదని రూథర్ అభిప్రాయం వెల్లడించారు.

అమెరికాలోని కార్మికులు హెచ్చుస్థాయి జీవితాన్ని అనుభవిస్తున్నారనీ, కాని అక్కడి కార్మికులకు కఠినమైన కష్టములుపడిన తరువాత సాంఘిక న్యాయము లభించిందనీ ఆయన చెప్పారు. ఇతర దేశములలోని కార్మికులు అమెరికా దేశములోనికార్మికులస్థాయికివస్తేనే కాని, అమెరికా కార్మికులు సంతృప్తి పొందరు. బడుగుదేశాలకు ఆర్థిక సహాయముచేయుటకు అమెరికాలోని కార్మికులు అంగీకరించినట్లు ఇష్టపడుతున్నారనీ, కొనివారు సైనిక సహాయమునుచేయుటకు ఇష్టపడుటలేదనీ ఆయన తెలిపారు. ప్రపంచశాంతికి కార్మికుల ఐక్యత ముఖ్యమని ఆయన అన్నారు. ప్రపంచములోని ప్రజలందరు సమానులేనని, కాని వారు వేరు వేరుగా శాస్త్రీయికి కనిపిస్తున్నారనీ ఆయన చెప్పారు.

భారతదేశమును గురించి మాట్లాడుతూ, రూథర్ బలమును చేకూర్చుకొని దృఢపడుటయే భారతదేశపు మొట్టమొదటి కర్తవ్య అన్నారు. భారత దేశ ప్రజలు మహాత్మాగాంధీ యొక్క అమూల్యమైన ముఖ్య సూత్రములను అవలంబించినట్లయితే నవీన భారతదేశ నిర్మాణమునకు ఎంతో కాలము పట్టదని, ఆవిషయములో తనకు చాల నమ్మకమున్నదని రూథర్ చెప్పారు.

రష్యాను గురించి రూథర్ మాట్లాడుతూ అక్కడి కార్మికులు ఆర్థిక స్వాతంత్ర్యాన్ని పొందారుగాని, ఆలోచనా స్వాతంత్ర్యాన్ని పొందలేదని చెప్పారు. అమెరికాలోగాని, భారతదేశములోగాని పౌరులు ఆయాదేశముల ప్రభుత్వమును విమర్శించినను శిక్ష లేదని, రష్యాలో అట్లు పౌరులు ప్రభుత్వమును విమర్శించినట్లయితే కారాగార శిక్షో, మరణదండనో, విధింపబడుతుందని ఆయన అన్నారు.

సంఘములను నిర్మించుటకు, దేశమునకు అన్ని విషయములలోను బలముచే కూరునట్లు తన ప్రయత్నములను చేయుటకు భారతీయ కార్మికులు పూనుకోవాలనీ, ఇతర దేశములలోనున్న వనిహారలందరు వారి శ్రేయోభిలాషులుగానే భావించుకోవాలనీ రూథర్ కార్మికులను హెచ్చరించారు.

తరువాత అమెరికా కార్మికులు భారతదేశ కార్మికులకు చెప్పుకొన్న కృతజ్ఞతలను అమెరికా నాయకుడు రూథర్ భారతదేశ కార్మికులకు అందజేశారు.

రూథర్‌యొక్క ఉపన్యాసమును కార్మికులకు తెలియజేయడానికై డా॥ మేల్కోటే హిందీలో తర్జుమా చేశారు. (యు- పి- ఐ-)

రైల్వేవారోత్సవాలు

సికింద్రాబాద్, ఏప్రిల్ 13

ఈ నెల 10 నుండి 16 వరకు జరుపబడుతున్న రైల్వేవారోత్సవాల సందర్భంగా సెంట్రల్ రైల్వే వారు కొరంగాబాద్‌లోగల రైల్వే హెలాటలో ఒక క్రొత్త శాఖను ప్రారంభిస్తున్నారు. [illegible] మోరంగపల్లి [illegible] తెలుస్తున్నారు.

హైదరాబాద్, ఏప్రిల్, కాచిగూడలో మూడవతరగతి [illegible] టికెట్ బుకింగ్ ఆఫీసు ఏర్పాటవుతున్నాయి. కొత్త పోలూరాల్ స్టేషన్ భవన శంకుస్థాపన కూడా రైల్వే వారోత్సవాలలోనే జరుగుతుంది.

బజారుకు పోని ప్రధాని నెహ్రూ

న్యూఢిల్లీ, ఏప్రిల్ 13

"గత తొమ్మిదేండ్లుగా నేను ఢిల్లీలో నివసిస్తున్నానుగాని మహా అయితే మూడు నాలుగుసార్లేనున్నా బజారుకువెళ్ళి ఉంటానేమో" అని నేడు నెహ్రూ పేర్కొన్నారు- ఖాదీ గ్రామోద్యోగ భవన వార్షికోత్సవాన్ని ప్రారంభిస్తూ నేడాయన రెండు సార్లు తాను పుస్తకాలు కొనుక్కోడానికి బజారు వచ్చాననీ దాదాపు గత అయిదారేళ్ళలో అనలు దుకాణానికే పోలేదనీ అన్నారు-

శాంతిమయ దేశం మనదే

లెక్కలు చూపుతూ కేంద్ర హోంమంత్రి స్పష్టీకరణ

న్యూఢిల్లీ, ఏప్రిల్ 13

ప్రపంచంలో అన్ని దేశాలకన్న శాంతియుతంగా జీవిస్తున్నది భారత దేశమేనని నిన్నలోకసభలో కేంద్ర హోంమంత్రి పండిత గోవిందవల్లభ పంత్ ప్రకటించారు.

ప్రతి లక్ష మందికి అమెరికాలో 1407 మంది, బ్రిటన్‌లో 980మంది, ఫ్రాన్స్‌లో 802 మంది, సిలోన్‌లో 215మంది ఘోర నేరాలు చేస్తున్నట్లు లెక్కలద్వారా తేలుతున్నది. కాని ఇండియాలో అటువంటి నేరస్తుల సంఖ్య 154 మాత్రమే. అంటే అమెరికా నేరస్తులసంఖ్యలో 10వవంతు.

ఇక హత్యలుమాస్తే లక్ష మందికి ఫ్రాన్స్‌లో 3.7, సిలోన్‌లో 5.9, అమెరికాలో 4.2హత్యలుంటాయి. ఇండియాలో 2.7 మాత్రమే ఉన్నాయి. పెద్ద దొంగతనాల విషయములో ఇండియా సంఖ్య 458 అయితే అమెరికాసంఖ్య 334, బ్రిటన్‌సంఖ్య 171 ఉంది. (యు-పి-ఐ)

ఫిజోవర్గం క్షమాపణ కోరవచ్చును

నాగ దౌర్జన్యకారులనుగూర్చి వివరిస్తూ పండిత పంత్ వివరణ

న్యూఢిల్లీ, ఏప్రిల్ 13

నాగకొండల ప్రాంతంలో రక్తపాత విప్లవానికి అక్రమ వాతావరణానికి కారణం ఫిజో, అతని అనుచరులు తప్ప వేరెవ్వరూ కారని నిన్న లోకసభలో హోంశాఖ డిమాండ్లపై చర్చకు సమాధానమిస్తూ హోంమంత్రి పండితపంత్ ప్రకటించారు. ఫిజో నాయకత్వాన నడుస్తున్న నాగజాతీయ కౌన్సిల్ నాయకులు యిప్పటికైనా తమ విప్లవ పద్ధతులు, రక్తపాత విధానాలుమాని ప్రభుత్వాన్ని క్షమకోరవచ్చుననీ హత్యలకు కారకులైన వారికి తగినదండనా అనుభవింపక తప్పదనీ కాని వారి మాయలోపడిన అమాయకుల విషయంలో మాత్రం ప్రభుత్వం తన సానుభూతితో ఆలోచించగలదనీ పండిత పంత్ వివరించారు.

కొన్నాళ్ళ క్రితం రాజ్యాంగం ప్రకారం ఏర్పాటు కావలసిఉన్న కౌన్సిల్ నిర్మాణానికి నాగకొండలలోనిప్రజలు వ్యతిరేకించారు. ప్రజలను తన ఇష్టంవచ్చినట్లు ఫిజో ఆడిస్తున్నాడు కనుక వారికి సద్బుద్ధిచెప్పడానికి చేసిన ప్రయత్నాలన్నీ విఫలించాయి. కాని చాల మంది పరిస్థితుల్ని గమనించగలిగారు. అస్సాం ప్రభుత్వం ఎంతో ప్రయత్నించింది. ఫిజో అస్సాం ముఖ్యమంత్రిని రెండుసార్లు కలిశారు. ఫిజో తాను ఏ మాత్రం హింసకు పూనుకోనని వాగ్దానంచేశాడు. నాగస్థాన్‌ను వ్యతిరేకిస్తూ నాగప్రాంతాన్ని భారత దేశంలో లీనంచేయాలని కోరిన నక్రి అనే నాగనాయకుని ఫిజో దెబ్బకు కట్టి కాల్చివేయించాడు. ఇలా తనకు అనుకూలురు కాని వారిని ఫిజో తనవర్గం వారిచే చంపించడం ప్రారంభమైన తర్వాత అమాయకులైన నాగప్రజలను పరిరక్షించడానికి ప్రభుత్వం పూనుకుంది. అందువల్ల అస్సాం ప్రభుత్వాన్ని దూషించడం అక్రమం అని పండిత పంత్ నాగకల్లోల చరిత్రను సంగ్రహంగా సమీక్షించారు.

ప్రధాని నెహ్రూయే నాగప్రతినిధులను రెండు మూడుసార్లు కలిశారు అని ఆయన అన్నారు. రాజ్యాంగం ప్రకారం నాగజాతి వారికి సర్వస్వతంత్ర అధికారాలతో జిల్లాలేర్పాటయ్యాయి, ప్రత్యేక సౌకర్యావకాశాలు కల్పింపబడ్డాయి- అయినా వారు స్వాతంత్ర్యంకోసం నాగస్థాన్ ఏర్పాటుకోసం పోరాడుతున్నారని పంత్ తెలిపారు. అస్సాంలో ఇతర ప్రాంతాల్లోని నాగజాతి వారు రాజ్యాంగ బద్ధంగా ప్రవర్తిస్తున్నారు- ఈఫిజో వర్గం కిందివారే నానాయాతనలూపడుతూ అమాయక మరణాలకు గురిఅవుతున్నారని పంత్ తెల్లడించారు. ఫిజో వర్గం నాగప్రాంతం ఇండియాలోనిదే అనిఅంగీకరింపదలిస్తే వారి ఉద్యమం విరమించి ప్రభుత్వాన్ని క్షమకోరవచ్చునని పంత్ ప్రకటించారు-

(యు- పి- ఐ-)

దుర్ముఖి సం॥ చైత్ర శు॥ దవితి
రా. 2-37 కృత్తి. వ. 10-1
రా. వ. 1-10 మొ, 2-41 వరకు

గోలకొండ పత్రిక
ఫోన్ నెం. 3281

1956 ఏప్రిల్ 14
శని వారము

సిలోనులో నూతన ప్రభుత్వము

లంకాద్వీపమని ప్రసిద్ధిగాంచిన సిలోనులో జనరల్ ఎన్నికలు ముగిసినవి. ఈ ఎన్నికల ఫలితముగ యిప్పటివరకు అధికారంలోనున్న ప్రభుత్వము పడిపోయి యింతకుముందు ప్రతిపక్ష నాయకుడుగా నుండిన శ్రీ భండారనాయకే పక్షమునకు అత్యధిక సంఖ్య లభించినది. అందుచేత ఆయన ప్రధానిగా నూతన ప్రభుత్వము యేర్పడి ఈ సంపాదకీయము పాఠక మహాశయులు చదువు సమయము వరకు ప్రమాణస్వీకార కార్యక్రమము ముగిసి క్రొత్త ప్రభుత్వము ఏర్పడి అధికారమును స్వీకరించగలదు.

సిలోనులో జరిగిన యీ యెన్నికలు మిక్కిలి ప్రధానమైనవి. ఇప్పటివరకు ప్రధానిగా నుండిన సర్ జాన్ కొటేలావాలా పక్షమునకు 101 సీట్లుగల పార్లమెంటులో యెనిమిది స్థానాలు మాత్రమే లభించినవి. అనగా గడచినసంవత్సరాలలో ప్రభుత్వము అవలంబించిన విధానాల పట్ల ప్రజలు హర్షామోదాలు ప్రకటించలేదన్నమాట. సర్ జాన్ కొటేలావాలా సాధ్యమైనంతవరకు ఏ కూటమిలోనుచేరక జాగ్రత్తగా వ్యవహరించినప్పటికిని పాశ్చాత్య రాజ్యాలవైపు యెక్కువ పక్షపాతము కలిగి యుండెనని చెప్పబడుచుండెను. ఈ సందర్భములో అమెరికా, ఇంగ్లాండులలో కొన్ని పత్రికలు ప్రకటించిన ఆశాభంగము ఈ సంగతిని బలపరచుచున్నది. ఇండియా - సిలోను సమస్యలను పరిష్కరించుటలో కూడా సర్ కొటేలావాలా సక్రమముగా వ్యవహరించలేదనియే చెప్పవలెను. ఈయన కాలమున ఇండియా - సిలోనుల మధ్య సంబంధాలు ఉండవలసినంత సంతృప్తికరముగానుండి యుండలేదు. సర్ జాన్ ప్రభుత్వము ఇంగ్లాండు, అమెరికాల వైపు యెక్కువగా మొగ్గు చూపినట్లు కొన్ని నిదర్శనాలు కలవు.

ప్రస్తుతము ప్రధానిగా యెన్నికయైన శ్రీ భండారనాయకే జాతీయ, అంతర్జాతీయ వ్యవహారాలలో స్పష్టమైన అభిప్రాయాలు కలిగినవాడు. ఈయనకు కొన్ని ముఖ్య విషయాలలో సర్ జాన్ కొటేలావాలాతో అభిప్రాయ భేదాలు కలవు. సిలోను ఏ కూటమిలోను చేరగూడదని ఈయన నిశ్చిత అభిప్రాయము. అంతేకాక సిలోనుపై ఇంగ్లాండు రాణి యొక్క- సార్వభౌమాధికారము కూడదనియు, భారత దేశమువలెనే సిలోనుకూడ రిపబ్లిక్‌గా నుండవలెననియు ఈయన అభిప్రాయము. భారతదేశము యొక్క విదేశాంగ విధానమును యితడు సంపూర్ణముగా సమర్థించునట్టివాడు. పంచశీల సిద్ధాంతములో సంపూర్ణ విశ్వాసము కలవాడు. ప్రపంచములోని అన్ని రాజ్యాలతో స్నేహ సంబంధాలు కలిగి యుండవలెనని కోరునట్టివాడు. ఈ విధముగ ఈ ఎన్నికల ఫలితముగ సిలోను ప్రజలు పరోక్షముగ భారతదేశ విదేశాంగ విధానమును మరియు భారత ప్రధాని శ్రీ నెహ్రూ అభిప్రాయములను బలపరచిరని చెప్పవచ్చును. సిలోనులో నూతన ప్రభుత్వ స్థాపన వల్ల భారతదేశ విదేశాంగ విధానము ప్రపంచ రాజకీయాలలో మరింత బలపడుటకు అవకాశముకలిగినదని చెప్పవచ్చును. ఇక ముందు మనుపటికన్న ఎక్కువగా బర్మా, ఇండియా, ఇండోనీషియా, సిలోను దేశాలు అంతర్జాతీయ రంగమున ఏకాభిప్రాయముతో వ్యవహరించుటకు ఇటీవలి సంఘటనలు పూర్వపు అవకాశాలను ద్విగుణీకృత మొనరించుచున్నవి. ఇది సంతోషప్రదము, శుభ సూచకము.

సిలోనులోని భారతీయుల సమస్యకూడ న్యాయముగా పరిష్కారమై సిలోను - భారత దేశాల మధ్య స్నేహ సంబంధాలు మరింత దృఢతరము కాగల అవకాశాలుకూడ హెచ్చుచున్నవి. ఈ సమస్య పరిష్కారమగుట సుసాధమని శ్రీ భండారనాయకే ప్రకటించుట ముదావహము. అల్పసంఖ్యాకులకు న్యాయమైన హక్కులను కలుగచేయుట తన ఆదర్శమని కూడ శ్రీ నాయకే ప్రకటించియున్నారు. ఈ విషయమై శ్రీ భండారనాయకే చేయదలచిన ప్రయత్నాలకు సిలోనులోని భారతీయులు సర్వ విధముల సహకరించి బలముచే కూర్చగలరని ఆశించవచ్చును. భారత దేశములోని మన యందరి సుహృద్భావము కూడ ఈ ప్రయత్నాలకు లభించగలదు.

కొన్ని విషయములలో ఏమైనా అభిప్రాయ భేదాలున్నప్పటికిని గడచిన కొన్ని సంవత్సరాలలో ఇండియా, సిలోను దేశాలు స్నేహ భావముతో, పరస్పర సహకారముతో డనే వ్యవహరించినవి. సిలోనుకు ఐక్య రాజ్య సమితిలో సభ్యత్వము దొరుకుటకు కూడ భారతదేశమే ప్రధాన కారణమైనది. ఈ ఉభయ దేశాల మైత్రి ఇక ముందు మరింతబలపడి ప్రపంచశాంతికి ఉపకరించగలదని ఆశింపవచ్చును.

ఇండో-పాక్ వలస చర్చలు

మే 7 నుండి బహుశా ఢాకాలో

ఢాకా, ఏప్రిల్ 13

తూర్పు పాకిస్థాన్‌నుండి మైనారిటీల వలసను నిరోధించే నిమిత్తమై ఢాకాలో మే 7 వ తేదీనుండి ఇండియా-పాకిస్థాన్ ప్రతినిధుల సమావేశములు జరుగగలవని తెలుస్తున్నది.

తూర్పు పాకిస్థాన్ శాసనసభలో వచ్చేనెల బడ్జెటు చర్చ జరుగగలదు కనుక చర్చలు ఢిల్లీలోనో, కరాచీలోనో ఏర్పాటుచేస్తే, తాను హాజరు కాజాలనని తూర్పు పాకిస్థాన్ ముఖ్యమంత్రి అబుహుసేన సర్కార్ కేంద్రానికి తెల్యబరిచాడట-

అబుహుసేన్ సర్కార్ రాష్ట్రమైనారిటీల సలహా సంఘం అధ్యక్షుడుకూడా-

ఇండో-పాక్ వలస చర్చలు

మే 7 నుండి బహుశా ఢాకాలో

ఢాకా, ఏప్రిల్ 13

తూర్పు పాకిస్థాన్‌నుండి మైనారిటీల వలసను నిరోధించే నిమిత్తమై ఢాకాలో మే 7 వ తేదీనుండి ఇండియా-పాకిస్థాన్ ప్రతినిధుల సమావేశములు జరుగగలవని తెలుస్తున్నది.

తూర్పు పాకిస్థాన్ శాసనసభలో వచ్చేనెల బడ్జెటు చర్చ జరుగగలదు కనుక చర్చలు ఢిల్లీలోనో, కరాచీలోనో ఏర్పాటుచేస్తే, తాను హాజరు కాజాలనని తూర్పు పాకిస్థాన్ ముఖ్యమంత్రి అబుహుసేన్ సర్కార్ కేంద్రానికి తెల్యబరిచాడట-

అబుహుసేన్ సర్కార్ రాష్ట్రమైనారిటీల సలహా సంఘం అధ్యక్షుడుకూడా-

జోర్డాన్ రాజు ప్రేమగాథ

ప్రియురాలని తెలిసిన ఒక నాట్యతార బ్రకటన

లండన్, ఏప్రిల్ 13

జోర్డాన్ రాజు హుస్సేన్‌కు తెలుసట ప్రియురాలుఅని కొన్ని పత్రికలు ఇక్కడ బ్రిటిష్ నాట్యతార హెలెనీ మారిస్‌ను గురించి కొన్ని గాథలు ప్రచురించినందున గౌరవానికి బదులు ఆయనకు ఉద్యోగానికి పెట్టుకున్న నంతర్థ్యా రు ఉద్యోగంనుండి తొలగించారు!

లండన్‌లోని జోర్డాన్ రాయబారి పత్రికలలో తెల్లడైనా హుస్సేన్-మారిస్ ప్రేమగాథలన్నీ అసత్యమని తెల్లడించాడు; జోర్డాన్ అధికారులు ఈవార్తలు విని ఆశ్చర్యపడినారని ఆయన అంటూ జోర్డాన్ పత్రికలు బ్రిటిష్ రాజకుటుంబంలోని వారి వ్యక్తిగత జీవిత చరిత్రలను గురించి ఏమీ శ్రద్ధచూపలేదనీ, మార్గరెట్-టౌన్‌సెండ్ల ప్రేమకలాపంమీద కూడా ఆసక్తికలేమీ వ్రాయలేదనీ అయితే బ్రిటిష్‌పత్రికలు జోర్డాన్ రాజుమీద కథలల్లడం విచిత్రంగా ఉందనీ జోర్డాన్ రాయబారి నేడు అన్నాడు.

ఈసంఘటనపై ఏమీ చట్టబద్ధ చర్య తీసికొనబడబోదని కూడా ఆయన తెలిపాడు.

ఫలాహార పదార్థాల ఉత్పత్తి

న్యూఢిల్లీ, ఏప్రిల్ 13

1953 లో ఇండియాలో 1 కోటి 58 లక్షల రూ. ఖరీదుచేసే 14000 టన్నుల ఫలహారాలు ఊరగాయనవన్నీ ఉత్పత్తి చేయబడ్డాయని, ఇండియా ప్రభుత్వపు వ్యవసాయ విక్రయ సలహాదారు ఇటీవల ప్రచురించిన నివేదికవల్ల తెలుస్తున్నది.

పానీయాలు, గుజ్జుల ఉత్పత్తి 3000 టన్నులకు మించింది; దక్షిణ వన్నీ కూరగాయలు 1000 టన్నులకు పైగా తయారయాయి. 19 రాష్ట్రాలలో 602 ఫ్యాక్టరీలలో ఈ పరిశ్రమ నిర్వహింపబడుతోంది. 137 ఫ్యాక్టరీలలో బొంబాయి రాష్ట్రం అగ్రస్థానం వహిస్తోంది.

శ్రీ మల్లికార్జున వీరభద్ర దేవాలయముల వార్షిక మహోత్సవము శ్రీ దుర్ముఖి నామ సంవత్సర చైత్ర శు॥ పాడ్యమి తేది 12-4-56 గురువారమురోజున వీరన్న గుట్టపై జరుపబడెను.

ఉదయము:- శ్రీ భ్రమరాంబా మల్లికార్జునకల్యాణం. సాయంత్రం: ఓంకార వనము, సంకల్పకరణము, శ్రీ మల్లికార్జున స్వామి ఊరేగింపు జరిగినవి.

నిర్బంధ ప్రాథమిక విద్య

హైదరాబాదు, ఏప్రిల్ 13

హైద్రాబాదు నిర్బంధ ప్రాథమిక విద్యా చట్టాన్ని 1956 జూన్ 11 వ తేదీనుంచి బీదర్ జిల్లా అహ్మద్‌పూరు తాలూకాలో దిగువ పేర్కొనబడిన గ్రామాలలో అమలుపరచుటకు ప్రభుత్వం నిశ్చయించింది:

దపోలి, అజాన్‌సొండ, ఒ కొర్ల కోర్టు, తెల్గాంవు, మేథ, నైగాంవు, ఆనంద్ పాడి- హిప్పల్గేర్, సిరూర్ తాజ్‌బండ్, జైగాంవు, ముండసి, హుడోల్టి, వాల్సంగి, హిప్పల్‌గాంవు, సిండ్గి, బుజ్జారుగ్, జగల్‌పూర్, పాజరాడ, చేర, ధమన్‌గాంవు.

ఔరంగాబాదుజిల్లాలోసిల్‌లోడ్ తాలూకాలో దిగువ పేర్కొనబడిన గ్రామాలలో అమలు పరచబడును:

ముంగ్రూల్, పల్‌లోడ్, లెహ, ఖేడి, చించ్‌పూర్, అన్వి, డోంగర్‌గాం, అసాది, రహీమాబాద్, జెహగాం, గో లెగా ంబిత, గోలెగాం కాహెబ్, ధో త్రా. పన్‌వఖేడ్ కాహెబ్, సు రో ల, ఉదన్‌గాం, పన్వాఖేడ్ బిత.

ఉస్మానాబాద్ జిల్లా తుల్జాపూర్ తాలూకాలో దిగువ పేర్కొనబడిన గ్రామాలలో కూడా చట్టం అమలు పరచుటకు రాజప్రముఖ్ ఆదేశించినారు:

తుల్జాపూర్, తుల్జాపూర్ ఖుర్దు, సిందఫాల్, బో రి, పందర్‌వాడి, మస్లాఖుర్దు, నరోల, మహార్‌నంగ్వి, సి రా ధో న్, ఖే క రి, కమూథా, అప్సింగ, తీర్థబుజారుగ్, తీర్థఖుర్దు.

లోకసభకు కాంగ్రెసు అభ్యర్థి ఎన్నిక

మద్రాసు, ఏప్రిల్ 13, తిరుచెల్లూరు నియోజకవర్గం నుండి లోకసభకు జరిగిన ఉపఎన్నికలో కాంగ్రెసు అభ్యర్థి శ్రీ గోవిందరాజులు నాయుడు పెద మెజారిటీతో గెలిచాడు:

ఆంధ్రలో ఎయిడెడ్ బడి పంతుళ్ల బాధలు

కర్నూలు నుండి ఒక లేఖ

కర్నూలు, ఏప్రిల్ 13

శ్రీ ఐ. వై. రత్నంగారి లేఖ వ్రాస్తున్నారు:

"ఎయిడెడ్ ఎలిమెంటరీ స్కూళ్ళలో పనిచేయు ఉపాధ్యాయులు మేనేజర్లు పెట్టు బాధలకు తాళలేకున్నారు. మొదటగా ఉపాధ్యాయుడు మేనేజరును అపాయింటుమెంటు అడిగితేనెలకు ఎంతయిస్తావు. ఎండాకాలం జీతంయిస్తావా? మెటర్నెరీ లీవుజీతము యిస్తావా? అని ముందే బేరంచేసిఉద్యోగమిస్తారు. ఇందులో ఏది లోపించినా యీ ఉపాధ్యాయునికి వెంటనే నోటీసుజారీచేసి ఉద్యోగము నుండి తొలగించేయడము తప్పదు. ఈ మేనేజర్లు-ఇది ఒక వ్యాపారంగా భావించి పాఠశాలలు నడుపుచున్నారుగాని, విద్యావ్యాప్తి జరుగుటకు పాటుబడుటలేదని నమ్ము వలసియున్నది. ఒక్కొక్క ఉపాధ్యాయుడు తనకువచ్చు స్వల్పవేతనములో మేనేజరుకు యిచ్చు రుసుము చెల్లించి మిగత తక్కువ జీతములో ఎట్లుజీవించగలడో గ్రహింపరాలరు-ఈ బాధలుపోవలయునంటే వెంటనే ప్రభుత్వము దర్యాప్తునుకుని యీఎయిడెడ్ ఉపాధ్యాయుల బాధలను తొలగించవలెనని విజ్ఞప్తి- ఎయిడెడ్ ఎలిమెంటరీ ఉపాధ్యాయులకు జీతములు 1956 జనవరి నెలనుండి యింతవరకు రాక భార్యా పిల్లలు అల్లాడిపోవుటయేగాక, పట్టణములయందున్నవారికి ఇంటి బాడుగలు, అంగడిబాకీలు మొదలైనవిమరీయు బాధగా యున్నవి. యీ విషయం ప్రభుత్వం ఉపాధ్యాయులకు సత్వరమే జీతాలు బట్వాడా గావించుటకు ఉత్తరువు చేయవలయును.

ఉపాధ్యాయులను చేర్చుకొనుట, తొలగించుటకు జిల్లా విద్యాశాఖాధికారిగారికే అధికారమిచ్చి జీతములు బట్వాడా, స్కూలు హెడ్‌మాష్టరుగారికే యిప్పిస్తే కొంతవరకు ఉపాధ్యాయులకు నెమ్మదిగా యుండగలదు. సాధ్యమైనంత త్వరలో యీ బాధలు తొలగించే నిమిత్తము ఎయిడెడ్ ఎలిమెంటరీ పాఠశాలలను గవర్నమెంటువారు స్వాధీనం చేసుకొనుట చాలామందిది. పాఠశాలలలో పల్లెపాఠశాలలు జిల్లా బోర్డుకు పట్టణములలో పాఠశాలలు మునిసిపాలిటీలకుగాని కల్పితే ఉపాధ్యాయులు సంతోషముగా, సంతృప్తిగా పనిచేయుచు విద్యార్థులకు విద్యావ్యాప్తి ఇంకా బాగుగాచేసి భావిపౌరులుగా చేయగలరు. కాబట్టి ప్రభుత్వముగారు బడిపంతుళ్ళబాధలను వెంటనే తొలగించుటకుగాను చర్యతీసుకుని, ఎయిడెడ్ పాఠశాలలను వెంటనే గవర్నమెంటులో కలుపుకొని, పంతుళ్ళ బాధలు తొలగించవలెనని విజ్ఞప్తి".

రాష్ట్రంలో 1402 గురు పాకిస్తానీయులు

ఉన్నట్లు అసెంబ్లీ ప్రశ్నోత్తరాలలో ముఖ్యమంత్రి వెల్లడి

హైదరాబాద్, ఏప్రిల్ 12

ముఖ్యమంత్రి శ్రీ బూర్గులరామకృష్ణారావుగారు నిన్న రాష్ట్రశాసనసభలో శ్రీహరి అడిగిన ప్రశ్నకు జవాబిస్తూ 1955 51 లో 1402మంది పాకిస్తాన్ జాతీయులు, 201 మంది విదేశీయులు రాష్ట్రంలో తమనివాసాన్ని పొడిగించుకొన్నారని తెలియజేశారు. 125 గురు పాకిస్తానీయులు, ఒక విదేశీయుని డిపోర్టు చేయబడినారని, 39 గురు పాకిస్తానీయులకు దీర్ఘకాల వీసాలు యివ్వబడినవని అన్నారు.

ఇటీవల కరీంనగరం జిల్లాలో సంభవించిన వడగండ్లవానకు 20 గ్రామాలలోని 1,600 ఎకరాల వరి పంటకునష్టం కలిగినదని 300 కమతములు ఆ రేండ్ల పాలికరవు పోయారని రెవిన్యూశాఖ ఉపమంత్రి శ్రీ పల్లెర్ల హనుమంతరావుగారు ఒక ప్రశ్నకు జవాబిస్తూ తెలియజేశారు-ఆ గ్రామాలలోనహాయకార్యక్రమాలు ప్రారంభించబడినవన్నారు. నిరుద్యోగులకు పని కల్పించడానికి ఇరిగేషన్, రోడ్ల పనులు, మరమ్మతులు ప్రారంభించబడినవి. జనగామ, నల్లగొండ తాలూకాలలోకూడ వడగండ్ల వానవలన నష్టం సంభవించినది. తక్కావీ అప్పులు మంజూరి చేయబడినవి.

ఆలిండియా రేడియో హైదరాబాదు స్టేషన్‌నుండి గ్రామీణ కార్యక్రమాన్ని బ్రాడ్‌కాస్టు చేయడానికి 60 కమ్యూనిటీ రేడియో సెట్లు రాష్ట్రంలో ఏర్పాటుచేయబడినవని ముఖ్యమంత్రి శ్రీ హరి ప్రశ్నకు జవాబిస్తూ తెలియజేశారు.

దిండిగల్లు ఎన్. ఇ. ఎస్. బ్లాకు

మంత్రి రంగారెడ్డిగారిచే ప్రారంభోత్సవం

హైదరాబాదు, ఏప్రిల్ 13

మేడిచల్ తదితర హైద్రాబాద్ తూర్పు తాలూకాలకు చెందిన 100 గ్రామాలకుసంబంధించి ఒకజాతీయ విస్తరణ సర్వీసు బ్లాకును దిండిగల్లు గ్రామంలో 10వ తేదీన అశేష ప్రజానీకం సమక్షంలో రెవెన్యూమంత్రి శ్రీ కె. వి. రంగారెడ్డిగారు ప్రారంభించారు.

జిల్లా కలెక్టరు శ్రీ కె. ఆర్. రామచంద్రన్ రెవెన్యూ మంత్రిని ఆహ్వానించారు. తర్వాత దిండిగల్లు గ్రామ సర్పంచ్, పంచులు పరిచయం చేయబడ్డారు. రెవెన్యూమంత్రి శ్రీ రంగారెడ్డిగారు వివిధ అభివృద్ధి శాఖలవారు ఏర్పాటు చేసిన ప్రదర్శనాన్ని తిలకించారు.

శ్రీ రంగారెడ్డిగారు తమ ప్రారంభోపన్యాసంలో అభివృద్ధి కార్యక్రమాలపట్ల శ్రద్ధ వహించవలసిందిగా ప్రజలకు విజ్ఞప్తి చేస్తూ ఎన్. ఇ. ఎస్. ప్రణాళిక క్రింద మంజూరైన ధనమంతా ఒక్క ఏడాదిలోనే ఖర్చు చేయవలసిందనీ అప్పుడు బ్లాకును కమ్యూనిటీ అభివృద్ధిబ్లాకుగా మార్చడానికి ప్రభుత్వం ఆలోచిస్తుందనీ అప్పుడు మరింత ధనం ప్రజాభివృద్ధి సౌకర్యాలకు లభించగలదనీ ప్రాజెక్టు ఎగ్జిక్యూటివ్ ఆఫీసరుకుసూచించారు. బ్యూరోక్రాటిక్ భావాలను త్యజించి సేవాభావాన్ని పెంపొందించుకోవలసిందిగా ఆయన అధికారులకు హితవొనంగారు. వీరిలోకూడాఅధికారులంటే ఎవరో పరాయివారుగా భావించకుండా తమసేవకు నియుక్తులైన ప్రజాసేవకులుగావరిగణించాలని శ్రీ రంగారెడ్డిగారు కోరారు.

డిప్యూటీ మంత్రి శ్రీ పి. హనుమంతరావు, శ్రీ వరకాంతంగోపాలరెడ్డి (ఎం. ఎల్. ఏ), కలెక్టరు శ్రీ కె. ఆర్. రామచంద్రంగార్లు కూడా ప్రసంగించారు. సర్పంచ్ శ్రీ కిషన్‌రావు ధన్యవాదాలతో ఎన్. ఇ. ఎస్. బ్లాకు ప్రారంభోత్సవం ముగిసింది.

దిండిగల్లులో మంత్రి రంగారెడ్డిగారు ఒక ఒస్టెల్టర్‌కు, హరిజనుల నూతికి కూడా ప్రారంభోత్సవం జరిపారు. ఇవి ఎన్ ఇ. ఎస్. ప్రణాళిక క్రింద గత 20 రోజుల్లోనేనిర్మింపబడ్డాయి. (ఎ- ఎన- ఎస్)

వనమూలికల సాగుబడి

ప్రయత్నాలను గూర్చి లోకసభలో వివరణ

న్యూఢిల్లీ, ఏప్రిల్ 11

దేశంలో భారీ ఎత్తున వనమూలికలను పెంచడానికి ఏర్పాట్లు జరుగుతున్నాయని యీ వేళ లోకసభలో ఆహార వ్యవసాయశాఖామంత్రి శ్రీ ఎ.పి-జైన్ తెలియజేశారు.

జిహ్రాడూన్‌లోని అరణ్య పరిశోధన సంస్థ, జమ్ముకాశ్మీరులోని డోగ్రు పరిశోధకేంద్రం, కొన్ని రాష్ట్రప్రభుత్వాల అరణ్యవ్యవసాయశాఖలు వనమూలికల సాగుబడికి అవసరమయ్యే వాతావరణ పరిస్థితుల కల్పనకై ప్రయత్నాలు జరుపుతున్నట్లూ ఆయన తెల్లడించారు. భారతీయవ్యవసాయ పరిశోధకమండలి యీ వనమూలికల సాగుబడికి పూనుకొనే రైతులకు సహాయపడేందుకు అనేక ఆర్థిక స్కీములను మంజూరు చేస్తున్నదటకూడా.

ఇప్పటికే కొన్ని రాష్ట్రప్రభుత్వాలు ద్వితీయ ప్రణాళికలో 15 లక్షల వ్యయంతో వనమూలికల సాగుబడికి స్కీములను తయారుచేసినట్లు శ్రీ జైన్ అన్నారు.

(యు-పి.ఐ)

కష్యన్ మంత్రి మృతి

ప్యారిస్, ఏప్రిల్ 11

సోవియట్ గృహనిర్మాణ పరిక్రమాల పరిశ్రమలమంత్రి ఎం. పాల్ అలెగ్జాండ్రొ విచ్ యుడిన్ నిన్న మాస్కోలో మరణించాడు. ఈతడు 1950నుండి ఆపదవిలోఉంటున్నాడు

రోగిష్టులకు శుభవార్త.

(హమ్‌దర్ద్ తిబ్బీ బోర్డు)

ఇతర చికిత్సల వల్ల లాభము పొందని నిరాశా రోగిష్టులు, మా హమ్‌దర్దు బోర్డుకు వచ్చి పరీక్షించుకొనుడు. మేము అనేక రోగుల సలహానుసరించి మా బోర్డు ద్వారా పరీక్షించుకొను ఏర్పాటు చేసినాము. ఈ బోర్డు వారమునకొక తూరి ప్రతి శనివారము సా॥ 3 నుండి 7 గం॥ వరకు ఉచితముగా రోగుల పరీక్ష చేసి సలహా ఇవ్వగలము.

ఏజన్సీ హమ్‌దర్ద్ దవాఖానా ఢిల్లీ.

బజార్, మోజంజాహీ మార్కెటు వద్ద హైదరాబాద్ (దక్షిణ)

వేసంగి కాలమునకు అందమైన పాదరక్షలు.

రేడియో

హైదరాబాద్

411.0 మీటర్లు (730 కిలోసైకిళ్ళు)

ఆదివారం, ఏప్రిల్ 15

ఉ॥ 6-50 సుప్రభాత్ (భ), 6-55 కార్యక్రమ వివరణ, 7-00 తె-వా, 7-15 కర్ణాటకసంగీత పాఠం నిర్వహణ: ఉపద్రష్ట కృష్ణమూర్తి, 7-30 హిందూస్తానీ సంగీత పాఠం ఎం. ఆర్. గౌతం, 7-45క-వా, 8-00 ఆం-వా, 8-15హిం-వా, 8-30 ఆహ్లాదచ్చో-పిల్లలకార్యక్రమం (హిందీ-ఉర్దూ), 9-15 బాల వినోదం శివ ధనుస్సు నాటిక, రామునిపట్టాభిషేక యత్నము శిరోమణి రామాయణకథ హైద్రాబాద్‌పరిసరాలు: గోల్కొండ పరిసరము, అ కబ ర్ బుర్రకథ, 10-00 జె. కృష్ణారావు, గీతావళి, 10-15 ఎస్-ఎల్-ఎన్-శాస్త్రి, వయోలిన్, 10-45 ఎ-ఎన్- గోస్వామి: ఖయాల్ హిందోళ్ (జపతాళ్), 11-00 ఘులామ్ మహ్మద్ ఖాన్: సారంగి, 11-15 కిషన్‌లాల్: తుమ్రీ భైరవి, 11-30 నేటి వినోదకార్యక్రమము మాయాకుబ్బులు హాస్యనాటిక, రచన: ముని మాణిక్యం నరసింహారావు, 12-00 ప్రసారసమాప్తి.

మ॥ 12-30 చిత్రవటాసే (రికా), 12-50 మ-వా, 1-00ఎ-ఎన్-గోస్వామి: ఖయాల్ గౌడ్ సారంగ్, విలంబిత్ (ఏక్‌తాళ్) దృత్ (తీన్‌తాళ్), 1-50 తె-వా, 2-00ప్రసారసమాప్తి

సా॥ 5-30 ఎ-ఎన్- గోస్వామి: ఖయాల్ శుద్ధకల్యాణ్ (తీన్‌తాళ్) 5-45 కనీజ్ ఫాతిమా: ఘజల్ 6-00 మరాటీ కార్యక్రమము 6-30 భావ్ సుధా (రికా) 6-40స్థానిక ప్రకటనలు 6 45 గ్రామసీమ గీతావళి: జె. కృష్ణారావు, 7-00 తె-వా, 7-15 గ్రామసీమ పాదుకా పట్టాభిషేకము హరికథ: వాతావరణ సూచన, 7-45 కిషన్‌లాల్: దాద్రా (ఠుమ్రీఖమాజ్) 8-00 విజ్ఞానశాస్త్ర పురోగతి డా॥ ఎస్. వి. సుబ్బారావు, 8-15వి. ఆర్ ధనం, 9-00 ఆం-వా, 9-15 ఉ-వా, 9-30 రసమయి శాసనములోని కవిత ప్రసంగము 9-45 వి. ఆర్. ధనం, 10-00 ప్రసార సమాప్తి.

కాందిశీకులకోసం 3 లక్షల ఎకరాలు

పునరావాసమంత్రి మెహర్‌చంద్ ఖన్నా వివరణ

కలకత్తా, ఏప్రిల్ 13

తూర్పుబెంగాల్ కాందిశీకుల పునరావాసం నిమిత్తం వివిధరాష్ట్రాలవారు దాదాపు 3 లక్షల ఎకరాలను కేటాయించారని నిన్న విలేఖరుల గోష్ఠిలో కేంద్ర పునరావాస శాఖామంత్రి మెహర్‌చంద్ ఖన్నా తెలిపారు.

ఈ భూములను సాగుకు తేవడానికి కొంత కృషి జరగాలనీ యీ భూములను కాందిశీకులచరం కాలించడం జూలైలో ప్రారంభం కాగలదనీ కూడా శ్రీ ఖన్నా అన్నారు.

బిహార్ ప్రభుత్వం అందజేసిన 10 వేల ఎకరాలు తక్షణమే కాందిశీకులకు ఇచ్చివేయదగినవిగాఉన్నాయని కూడా ఆయన తెలిపారు.

కాందిశీకులకు భూములిచ్చిన రాష్ట్రాలు: రాజస్థాన్, మధ్యప్రదేశ్, వింధ్యప్రదేశ్, ఒరిస్సా, యు.పి, బిహార్, అస్సాం, త్రిపురా, సౌరాష్ట్ర.

అన్ని రాష్ట్రాలకన్న ఎక్కువగా వింధ్యప్రదేశ్ 70 వేల ఎకరాలను కాందిశీకులకై కేటాయించింది-

తూర్పు బెంగాల్‌నుండి కాందిశీకుల వలసను ఎలా ఆపాలో తెలియడం లేదని కూడా ఖన్నా అన్నారు-

(యు- పి. ఐ-)

STUDEBAKER

స్టూడిబేకర్ కార్ల యజమానులు ద్విశక్తిగల మోబిల్‌గ్యాస్ వాడి ప్రతి గాలనుకు ఎక్కువ మైలేజి, అతి సున్నితమైన నడక పొందుతున్నారు.

ద్విశక్తిగల

మోబిల్‌గ్యాస్

ఎగురుచున్న పల్లెలు గుర్తులు చిహ్నముగల బోర్డు దొరకులోంది

Mobilgas

స్టాండర్డ్-వాక్యూమ్ ఆయిల్ కంపెనీ

V. 7764

6 వ సంయుక్త వారము.

ఈగల్ ఫిల్మ్స్

"సిపే-సాలార్"

తా: షమ్మికపూర్, నాదిరా, శ్యామ్‌కుమార్, కుమ్‌కుమ్.

స్టేట్ హైద్రాబాద్. తాజ్‌మహల్ మల్లెపల్లి.

మినర్వా సికింద్రాబాద్.

నేడు 3 ఆటలు: 3-30, 6-30, 9-30 గం॥

(Trupix) జ.గ్ల్ పిక్చర్స్ విడుదల.

3 వ మహత్తర వారము

ఫిలిమ్‌స్థాన్ వారు సమర్పించు

"ముసీంజీ"

నటవర్గము:- నళినీజైవంత్, దేవ్ ఆనంద్, ప్రాణ్, నిరూపరాయ్, అమిత, ఎస్.ఎల్. పూరి.

నేడు 3 గంటలకు చూడండి.

మనోహర్ సికింద్రాబాదు.

ఫిలిమ్‌స్థాన్ డిస్ట్రిబ్యూటర్స్ (ఇండియా) లిమిటెడ్ విడుదల.

Trupix.

12 వ సంయుక్త వారము

బిమల్‌రాయ్ సమర్పించు

'దేవదాస్'

తారలు: దిలీప్‌కుమార్, వైజయంతిమాల, సుచిత్రసేన్

రాయల్ హైద్రాబాద్. & లిబర్టి హైద్రాబాద్.

నేడు 3 ఆటలు: 3-30, 6-30, 9-30 గం॥

(Screen.) సినీ కార్పొరేషన్ రిలీజ్

నేటి రాత్రి నేటి రాత్రి

నగరమున మంచి చిత్రముగా పొగడబడినది.

ఫిలిమ్‌స్థాన్ వారి 'ప్రభు-కి-మాయా'

తా: ప్రేమ్ అదీప్, బిరల్ దాస్. ముబారక్, రూప్‌లక్ష్మి.

దర్శకత్వం: బిరల్ దాస్ పంచోటియ. సంగీతము: రవి.

అశోక్ టాకీస్ హైద్రాబాద్.

నేడు 3 ఆటలు: 3-30, 6-30, 9-30 గం॥

ఫిలిమ్‌స్థాన్ డిస్ట్రిబ్యూటర్స్ (ఇండియా) లిమిటెడ్ రిలీజ్.

Trupix

వారపు వ్యాపారరాయి

గుబ్బా బుచ్చయ్యగారి
వెంకటేశం కమీషన్ ఏజంటు

టెలిఫోన్ నం. 4941
(స్టాక్ ఎక్స్ఛేంజ్)
హైదరాబాద్ 13-4-1955

120 రేట్లు పల్లా ఒక్కంటికి

దొడ్డురకం కొ॥	44-0-0	49-0-0
సాంబర్లు	49-8-0	52-8-0
సాంబర్లు కొ॥	53-0-0	55-0-0
సాంబర్లు అ॥	63-0-0	64-0-0
సూకలు	33-0-0	38-0-0
వరంగల్ సా॥కొ॥	55-0-0	58-0-0
వరంగల్ సా॥ అ॥	68-0-0	70-0-0
కందులు పెద్దవి	42-8-0	43-0-0
కందులుచిన్నవి	38-0-0	38-8-0
సెనగలు	37-0-0	38-5-0
జొన్నలు	32-0-0	38-0-0
తెల్లజొన్నలు	40-0-0	45-0-0
పచ్చజొన్నలు	31-0-0	32-0-0
మిరపకాయలు	190-0-0	260-0-0
పొడ్డుమిర్చి	140-0-0	170-0-0
పసుపు	123-0-0	125-0-0
ఉల్లిగడ్డ కొత్తది	10-0-0	12-0-0
చింతపండు కొ॥	34-0-0	44-0-0
నువులు		42-12-0
తెల్లనువ్వులు	75-0-0	100-0-0
ఇలాతిపలుకు చి॥	(నం॥ 1 కి)	56-0-0
బోధన శక్కరి	(నం॥ 1 కి)	91-0-0
ఆముదాలు		56-0-0
పెద్దకందిపప్పు	54-0-0	55-0-0
చిన్నకందిపప్పు	47-0-0	48-8-0
శనగపప్పు	46-0-0	47-0-0
పెసరపప్పు	58-0-0	60-0-0
మినుపపప్పు	75-0-0	82-0-0
బంకపిండి		45-0-0

పల్లా 1 కి

ధనియాలు	75-0-0	82-8-0
ఆవాలు		95-9-0

12 రేట్ల మణుము

అల్లం	7-0-0	8-8-0
యెల్లిగడ్డ	3-0-0	7-0-0
పల్కునూనె		15-8-0
ఆలుగడ్డ		2-12-0

40 రేట్ల మణుము

నెయ్యి	100-0-0	118-0-0

ఈ ప్రకారము ఈ రోజు అయిన ధరలు వ్రాయించినాము- గిట్టినవగు వలు పంపవచ్చును- తెప్పించుకో దిచ్చును-

కంగపుత్రసంఘ స్థాపన

ధర్మారము, ఏప్రిల్ 13

గత శనివారము నాడు శ్రీ అమ్మల బుచ్చయ్యగారి గృహములో ఒక సమావేశము శ్రీ పూన నీనయ్య జిల్లా అధ్యక్షుల అధ్యక్షతన జరుపబడెను. మాదిగ జన్న నాగుల రాజమల్లయ్య గార్లు ఈ సభని చిరి సానిక సంఘానికి ఈ క్రింది కార్యవర్గము ఎన్నికైనది:

మేడ చిన్నరాజయ్య అధ్యక్షులు గుమ్మల బుచ్చయ్య ఉపాధ్యక్షులు గోల్కొండ బాలయ్య కార్యదర్శి గోల్కొండ భీమయ్య సహాయ కార్యదర్శి గోల్కొండ నర్సయ్య కోశాధికారి.

పక్షవాతములకు
జూమ్మా జతేంద్ర
పరాలసిస్ స్పెషలిస్టు
నిల్లూరు.
బాలకు దగ్గు తెనాలి * 3 బార్లకు దగ్గు మదనపల్లి 10.

సారస్వత పరిషత్తు

(1 వ పేజీ తరువాయి)

రాది శుభాకాంక్ష లందజేస్తూ పేరు దుర్ముఖియైనా ఫలితాలు సుముఖాలే అవుతాయని ఆయన ఆశించారు. ముఖ్యంగా ఆంధ్రులకు-ఇన్నాళ్లూ విడివడిఉండి మరికొంత కాలంలోఏకం కాబోతున్న ఆంధ్రులందరకు- దుర్ముఖనామ సంవత్సరం శుభావహమైనదని ఆయన పేర్కొన్నారు.

అధ్యక్షులు శ్రీ జె.వి. నరసింగరావుగారు ఉగాది సంకల్పాలను మనస్సుకెక్కించుకొని కృషి చేయాలంటూ రాజకీయ పక్షం భేదాలు లేకుండా హాజరైన సదస్యులు యీ నిర్ణయాలకు అనులు జరుపడంలో సహకరించి కృషి చేస్తారని ఆశించారు.

తెలుగు సాహిత్య పరిషత్తు

పిమ్మట శ్రీ కపిల కాశీపతిగారు ప్రవేశపెట్టిన తెలుగు సాహిత్య పరిషత్తు నిర్మాణ ప్రతిపాదన ఆమోదింపబడింది ఈ ప్రతిపాదనలో ఇలా ఉంది:

"తెలుగు మాటలాడే వారందరికి భ్రాతృత్వం ఏర్పించే పరిషత్తొకటి లేకపోవుట విచారకరం. ఆంధ్ర సాహిత్యపరిషత్తు, సాహితీసమితి, నవ్య సాహిత్య పరిషత్తు, ఆంధ్ర సారస్వత పరిషత్తు, తెలుగుభాషా సమితి, తెలంగాణా రచయితలసంఘం రాయలసీమ సాహిత్య పరిషత్తు అభ్యుదయ రచయితల సంఘం వంటి సంస్థలెన్నో ఒక్కొక్క ప్రయోజనంకోసం ఏర్పడి యిధాశక్తి సాహిత్యారాధనం చేస్తున్నవి. వీనిలో నేడియు ఇతర ప్రాంతీయ సాహిత్యపరిషత్తులవలె యీప్రదాంధ్ర ప్రజకు ప్రాతినిధ్యం వహించలేకపోతున్నది. అందువల్ల మన భాషకు సాటి భాషలలో రాదగిన గౌరవం లభించకుండ పోతున్నది. కాబట్టి తెలుగుభాషకు ఏక ప్రతినిధియైన పరిషత్తును నిర్మించుకోవాలి. ఆ పరిషత్తు:

1. భారత సాహిత్య అకాడమీ తెలుగు భాషా వ్యవహారాలను గూర్చి సలహాలిచ్చేదిగా ఉండవలెను.

2. ప్రదేశ ప్రభుత్వాలతో విశ్వవిద్యాలయాలతో తెలుగు భాషావిషయాలనుగూర్చి అధికారంతో చర్చించేదిగా ఉండవలెను.

3. తెలుగు రచయితల నాదరిస్తూ రచయితకు పతికకు అనుబంధంగూర్చే సహకార సూత్రము నవలంబించి గ్రంథ ప్రచురణ సాగిస్తూ గ్రంథ రచనను బ్రతుకుతెరువయ్యేలు సమకూర్చవలెను.

4. ఇతర ప్రాంతములలో తెలుగు సాహిత్య ప్రచారమునుమన ప్రాంతాన ఇతర సాహిత్య ప్రచారమునూ చేయవలెను.

ఈ ఆశయ సిద్ధికోసం తెలుగు దేశంలో వివిధ సాహిత్య సంస్థల, ప్రసిద్ధ రచయితల ప్రాంతీయ ప్రభుత్వముల విశ్వవిద్యాలయముల సహకారము సంపాదించవలెను."

పిదప శ్రీ నరసింహాచార్యులుగారి కృతజ్ఞతాభివందనంతో ఉగాది గోష్ఠి ముగిసింది.

తెలంగాణ

ఆంధ్ర-తెలంగాణ వాదోపవాదాలు

ఆర్యా!

ఆంధ్ర-తెలంగాణ, ప్రాంతముల రెంటిని నమీకరణచేసి ఉభయ పక్షములవారి కనుకూలమగు రక్షణలను కలిగించి ఇట్టి ప్రదేశమునకు "ఆంధ్ర తెలంగాణ"మని అధిష్ఠాన వర్గమువారు నామకరణము చేసిరి. ఘర్షణ మర్షణల తర్వాత ఉభయ ప్రాంతీయుల అభిమతముల నెరవేర్చుటకై పెట్టబడిన పేరును కొన్ని సంవత్సరములవరకైన కొనసాగింపక మొట్టమొదటనే వ్యతిరేకత ప్రారంభమైనది. దీనివలన, ఉభయ ప్రాంతీయులలో కలిగిన సామరస్యము తిరిగి కలుషిత మగునట్లు తోచుచున్నది.

పై పేరుపై కొందరు భాషావాదమును మరికొందరు చరిత్రాంశములను లేవదీసి వివర్యించుచున్నారు. తెలంగాణాంధ్రమనవలెననియు, ఆంధ్ర ప్రదేశ్ అనియు తెలంగాణము లేక తెలుగుప్రదేశ్ అనియు నామకరణము చేయవలయునని కొందరనుచున్నారు. కాని "తెలంగాణాంధ్ర" మనుట అసమంజసముగా నుండును. "ఆంధ్ర ప్రదేశ్" మన్నచో తెలంగాణ వాంఛితులకును "తెలుగు ప్రదేశ్" మన్న ఆంధ్ర ప్రదేశ వాంఛితులకును అసమ్మతికి కారణము గావచ్చును. "హయిద్రాబాద్ ప్రదేశ్"మని నయోడల ఆంధ్ర తెలంగాణ వాదుల అనైక్యత కారణముగా సరియైన పేరును వదలి అనానుకూలమైన మూడవపేరు పెట్టవలసివచ్చిన దని యపవాద గలుగును. అందరికిని సమ్మతమైన పేరు ప్రస్తుత పరిస్థితులలో కుదురుట కష్టసాధ్యము కావున "ఆంధ్ర తెలంగాణ" మనుటయే యిప్పటి పరిస్థితులలో సమంజసమగును. దీనివలన ఆంధ్రప్రాంతము తెలంగాణ ప్రాంతము రెండు వేర్వేరుగా నుండి సమానస్థాయిలో సమైక్యత చెందినవనే భావము స్ఫురించును.

చారిత్రక దృష్టిలో పరిశీలించిన యెడల ఆంధ్ర శబ్దము తెలంగాణ శబ్దమునకంటె పూర్వ పుది కావచ్చును. పూర్వుల పరిపాలనా కాలములో ఆంధ్రదేశమునందు తెలంగాణ మొక ప్రాంతమై యుండవచ్చును. యీ తెలంగాణము శ్రీశైలము, దక్షారామము, కాళేశ్వరము లేక కాళహస్తియో యను యీ మూడు జ్యోతిర్లింగ మధ్యస్థ స్థలమునకు పేరు కలిగినట్లును అయ్యవి వికృతరూపము నొంది తెలంగ యును రూపమునొంది ప్రసిద్ధమైనదనియు చరిత్ర తెలుపుచున్నది. కాని ఇవ్యాది మహమ్మదీయుల పరిపాలన వలన కలిగినవేమాత్రము కావాలదు. శ్రీ కృష్ణదేవరాయలపరిపాలనా కాలమునసైతం ప్రత్యేకముగా తెలంగాణమనుసైన్యముండెననియును "దేశభాషలందున తెనుగు లెస్స" యను సూక్తి ప్రసిద్ధి కెక్కినట్లును తెలియనగును. కావున పేరునకై పెనుగులాడక అధిష్ఠాన వర్గము వారి నిర్ణయానుసారము కొన్నాళ్ళు ఆంధ్రతెలంగాణమను పేరునేయుంచి ఉభయ ప్రాంతీయులలో సామరస్య మేర్పడిన పిదప ప్రస్తుత నామము నద్దకుండెనేని మార్పు చేసుకొనవచ్చును గావున యీ వాదోపవాదములను విరమించుకొందురు గాక యని కోరుచున్నాను.

ఇట్లు,
బి. వెంకటేశ్వర గుప్త
నడాశివపేట.

జె. బ్లాకులో అన్యాయం

ఆర్యా!

సికింద్రాబాదు రాంగోపాల్ పేటలో గల పురపాలక సంఘం జె. బ్లాకులలో పురపాలక సంఘ అధికారులు లేనిపోని విషయాలలో బీద ప్రజలపై అన్యాయం జరుపుచున్నారు. ఈ బ్లాకులలో కొందరు గదులు ఏర్పాటు చేయించుకొన్నారు. మరికొందరు టైట ఫుట్ పాత్‌పై గద్దెలు కట్టుకున్నారు. వీరందరిపై చేయని అన్యాయం బీద ప్రజలపై చేయుచున్నారు. అధికారుల దర్యాప్తు శోచనీయంగా ఉన్నది. ఈ మధ్య లోగల కాంగ్రెస్ నాయకులనబడే వారుకూడ పైవిధంగానే గదులు ఏర్పాటు చేయించుకొన్నారు. కాని బీదల ఇండ్లనే కట్టుకున్న వాటిని మూలగొట్టుతామని ముందు తెలుపకుండానే చేయుచున్నారు. అధికారులు ఈనాయకుల చేతులలో కీలుబొమ్మలుగా ఆటలాడుతున్నారు. అందరికి బాకీవిధంగా వసూలు చేస్తున్న పన్ను ప్రకారం అందరిని పెద్ద చిన్న భేదాలు లేకుండ చూచుట యే అధికారుల కర్తవ్యం.

ఇకనైన యిటువంటి అన్యాయాలు బీద ప్రజలపై చేయక అందరిని "సమత" భావంతో చూడుటయే పురపాలక సంఘంయొక్క ముఖ్య కర్తవ్యమని భావించగలరని నమ్ముచున్నాను. ఇట్లు

డా॥ డి. హనుమంతరావు
ప్రజా సోషలిస్టు పార్టీ కార్యవర్గ సభ్యుడు, సికింద్రాబాదు.

కలవేముల రైతుల దురవస్థ

ఆర్యా!

వైభవోపేతమయిన ఈ ప్రజాస్వామ్య యుగంలో మెదక్ జిల్లా సంగారెడ్డి తహసీల్ పట్వారీ, గిర్దావర్, ఉద్యోగుల చర్యలవల్ల ఇక్కడి బీదరైతులు కష్టములకు గురిఅవుతున్నారు.

సెంధి చెట్ల విషయములో నష్టపరిహారముగా చెట్ల స్వంత దారులకు ఇచ్చిన సొమ్ము కలవేముల రైతులకు ఇప్పటివరకు ఒక్క పైసకూడ ముట్టలేదు. ప్రక్క గ్రామములలో నున్న రైతులకు అవిధమైన సొమ్ము ముట్టినది. ఇదే కాకుండా కలవేముల రైతులు ఆబ్కారీ నష్టపరిహారానికి ఎన్నిసార్లు తహసీల్‌కు విన్నవించుకొనినను ఒక్క దమ్మిడీకూడ వారికి ముట్టజెప్పబడలేదు. ఇట్లు నష్టపరిహారపు సొమ్మును ఇవ్వకపోవుటకు, పట్వారీలు, గిర్దావర్‌లు ముఖ్యకారకులు. పై కారణమునకు సంబంధించిన స్టేట్ మెంట్లు ఇప్పటివరకు వారిచే తయారుచేయబడలేదు. అవి తహసీల్దారులకు పంపబడలేదు

దీనికి తోడుగా ఇక్కడ రైతులు వర్షములు ఎక్కువపడి పంటలు పాడైపోయి నష్టము వచ్చి బాధలు పడుచుంటే పైను దాహరింపబడిన ఉద్యోగులు కలవేముల రైతులమీద కఠినముగా ప్రవర్తించి కరీఫ్, రాబీ పంటల శిస్తుసొమ్ములనువసూలు చేస్తున్నారు.

ఈ విషయము రెవిన్యూ అధికారులు చూస్తారనీ, రైతులకష్టములను తొలగించుటకు తగినచర్యలు తీసికొంటారని, చట్టము ప్రకారము పైను దాహరించిన ఉద్యోగులవిధానములో తగిన చర్యలు తీసికొంటారనీ ఆశించుచున్నాము. ఇట్లు,

కలవేముల గ్రామ రైతులు
సంగారెడ్డి తాలూకా, మెదక్ జిల్లా.

పొగాకు ఉత్పత్తిదారుల సమస్యలు

నల్లగొండ, ఏప్రిల్ 13

నల్గొండ పి-సి-సి అధ్యక్షులు శ్రీ ఎం- ఎస్-రెడ్డిగారు ఈ క్రింది విధంగా తెల్పుచున్నారు:

శ్రీ కె. లక్ష్మీనర్సయ్య గారి (పొగాకు ఉత్పత్తి దారుల సంఘ కార్యదర్శి) ప్రకటన చదివితిని. వీరు పొగాకు విత్తనములుచల్లినది మొదలుకొని పొగాకు తయారుచేసి అమ్ముటకు సిద్ధము చేసినంతవరకు పడిన శ్రమకుఓర్చి కృషిసల్పినందుకు చాలా సంతోషము. ఈయన కృషి వలన గతమున నష్టపడిన కర్షకులందరకు ఈ సంవత్సరము లాభము కలుగగలదని భావించుచున్నాను. కావున పొగాకుతయారుచేసే కర్షకులు వారి సలహాలను పాటించి లాభమును పొందగలరని ఆశించుచున్నాను. మున్ముందు ప్రాంతీయ కమిటీల ద్వారా కార్యదర్శి యొనంగు క్రమపద్ధతుల ప్రకారము పంట పండింపగలరని ఆశించుచున్నాను. దాని కొరకు ప్రభుత్వముగూడ సహాయపడగలదు.

ఉర్దూ తెలుగు పాఠశాలల వార్షికోత్సవము

హన్మకొండ, ఏప్రిల్ 13

వేయిస్తంభముల దేవాలయము ఉర్దూ తెనుగు హన్మకొండ ప్రాథమిక పాఠశాలల వార్షికోత్సవసందర్భమున రేపు తేదీనాడు ఉదయము శ్రీ డి-శేషారావు (ఉపవిద్యాధికారి వరంగల్) జాతీయ పతాకము ఎగురవేసిరి. ఆయన వస్తుప్రదర్శనకు ప్రారంభోత్సవముకూడా జరిపిరి. సాయంత్రము శ్రీ పి. కృష్ణారెడ్డి బి-ఏ-బి-టి (ప్రిన్సిపాల్ టీ) సింగ కాలేజి వరంగల్)గారు మహాత్మాగాంధి చిత్రాపిష్కరణ జరిపిరి. తర్వాత బహిరంగసభకు శ్రీ టి. హయగ్రీవాచారి అధ్యక్షత వహించిరి. ఆయన విద్యార్థులకు బహుమతులు పంచిరి. శ్రీ కె. ఉపేందర్ రావు ప్రధాన ఉర్దూ పాఠశాల శ్రీ ఆర్. కృష్ణమూర్తి ప్రధాన తెలుగు పాఠశాల తదితరులు పాఠశాలల నివేదికలు చదివి అతిథులకు ధన్యవాదము లర్పించిరి.

పేసంగి హిందీ తరగతులు

హుజూర్‌నగర్, ఏప్రిల్ 13

పేసంగి సెలవులలో విద్యార్థులకు ఉద్యోగస్తులకు అనుకూలముగా నుండుటకై హిందీ ఉచ్చ తరగతులు హుజూరునగరు హైస్కూలు నందు నడుపుటకు నిర్ణయము జరిగినది. దక్షిణ భారత హిందీ ప్రచారసభవారి రాష్ట్రభాష ప్రవేశిక పరీక్ష లందుత్తీర్ణులైన వారికి క్రమముగా ప్రవేశిక, విశారద పరీక్షలకు ది 25-4-56 నుండి 20-6-56 వరకు శిక్షణ యివ్వబడును. ఉచ్చపరీక్షార్థుల సంఖ్యనుబట్టి హుజూరునగరుకు ఉచ్చపరీక్షా కేంద్రమును తెప్పించుటకు ప్రయత్నింపబడును. హిందీ పండితులు శ్రీ కోలాహలం శేషరాజు, హుజూరునగరు హైస్కూల్ హిందీ ఉపాధ్యాయులు శ్రీ వి. చంద్రయ్యగార్లు యీ తరగతులను నిర్వహించెదరు.

ప్రవేశిక, విశారద తరగతులందు చేరి శిక్షణ పొందనభిలాషగలవారు హైస్కూల్ ప్రధానోపాధ్యాయులకు వ్రాత దరఖాస్తు పంపుకొని అనుమతి పొందవలసియున్నది.

మందుగుండు ప్రేలుడువల్ల ఇరువురికి గాయాలు

హైదరాబాదు, ఏప్రిల్ 13

అరిఫ్ మందుగుండు సామగ్రి కార్ఖానా యజమాని యింట 10 వ తేదీ రాత్రి మందుగుండు సామగ్రి ప్రేలుడువల్ల ఒకపురుషుడు, మరొక స్త్రీ గాయపడ్డారు. ఈ ప్రేలుడు ప్రమాదం మంగళ్‌ఘాట్‌లోని బిస్తికమాన్ ప్రాంతంలో జరిగింది.

అబ్దుల్ హమీద్ అనేవ్యక్తి ఏదో నూరుతుండగా ప్రేలుడు సంభవించింది. అతనితో పాటు ప్రక్కన కూర్చున్న మరో స్త్రీకూడా గాయపడింది. వారిరువురు వెంటనే ఆసుపత్రికి కొంపోబడ్డారు.

(ఎ-ఎన్-ఎన్)

కమలానగర్‌కు మంత్రిచెన్నారెడ్డిగారి ప్రారంభోత్సవం

హైదరాబాదు, ఏప్రిల్ 13

భారత ప్రధాని పండిత నెహ్రూ భార్య స్వర్గీయ శ్రీమతి కమలా నెహ్రూ పేరిట ఏర్పడిన ఒక ఆదర్శ గ్రామం 'కమలా నెహ్రూ గ్రామ'నికి రాష్ట్ర వ్యవసాయమంత్రి శ్రీ ఎం- చెన్నారెడ్డిగారు 10 వ తేదీన ప్రారంభోత్సవం జరిపారు.

అధికార అనధికార ప్రముఖుల నిరంతర కృషివల్ల యీ ఆదర్శ గ్రామం గుల్బర్గాజిల్లాలో 1956 సెప్టెంబరుకు సంపూర్ణంగా తయారు కాగలదు.

పాతగ్రామం వానాకాలంలో నీటిమయమైపోయి చాల అపరిశుభ్రగా అనారోగ్యకరంగా తయారవుతున్నందున గ్రామస్థులు ఆపాత గ్రామాన్ని వదలి యీ నూతన ఆదర్శ గ్రామ నిర్మాణానికి పూనుకున్నందుకు డా॥ చెన్నారెడ్డి అభినందించారు.

స్నేహం కుటుంబపు త్యాగాలను మంత్రి వివరిస్తూ గ్రామానికి కమలా నగర్ అనిపేరు పెట్టినందున గ్రామస్థులు స్వయంగా గురుతర బాధ్యతలను స్వీకరించినట్లయినదని హెచ్చరిక చేశారు. (యు-పి-ఐ)

సింహళ నూతన ప్రధాని

భండారనాయకే
ప్రమాణ స్వీకారం

కొలంబో, ఏప్రిల్ 12.

సింహళ జరల్ ఎన్నికలలో గెలుపొందిన మహాజన ఏకసత్ పెరమునపక్ష నాయకుడు శ్రీ భండారనాయకే నూతన ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయుటకు గవర్నర్ జనరల్ చేసిన ఆహ్వానాన్ని నిన్న ఆమోదించినందున నేడు ప్రధానిగా ప్రమాణ స్వీకారం కావించారు.

నోటీసు

హైదరాబాద్ గోదాముల నుండి ఈ క్రింద చెప్పబడిన ప్రదేశములకు లారీలలో పంచదార రవాణా చేయుటకుగాను సీల్డు టెండర్లు కోరబడుచున్నవి. ఒక నెలలో రవాణాచేయవలసిన పరిమాణముకూడ ఆ ప్రదేశములకు ఎదుట నమోదు చేయబడినది.

1. నల్గొండ	మూడు నెలకు	450	బస్తాలు.
2. సూర్యాపేట	,,	300	,,
3. దేవరకొండ	,,	250	,,
4. హుజూర్‌నగర్	,,	250	,,
5. నందికొండ డామ్ ప్రాజక్టు	,,	150	,,
6. మిర్యాలగూడ	,,	150	,,

రేట్లలో సరుకును ఎక్కించి దింపుట కూలి ఇమిడియుండవలెను.

టెండర్లు ఈ క్రింద సంతకము చేసిన వారికి 20-4-1956 తేదీనగాని లేక అంతకుముందు గాని అందవలెను.

పాలకవర్గము వారికి పూర్తి టెండరుగాని లేక అందులో కొంతభాగము గాని అంగీకరించుట లేక నిరాకరించే అధికారము కలదు. మరియు వ్యవహారము ఉత్తర ప్రత్యుత్తరముల వల్ల నిర్వహించవలెను.

ఆబిడ్ రోడ్ మేనేజింగ్ ఏజంటు,
హైద్రాబాదు. ది నిజాం సుగర్ ఫ్యాక్టరీ లిమిటెడ్.

జెర్మ్‌సకట్టర్
క్వీన్స్‌గ్రిప్ వాటర్
పూరన్ చంద్ & రన్‌చోడ్ దాస్ సన్స్
హైద్రాబాద్ అండ్ సికింద్రాబాదు.

నోటీసు

శక్కర్‌నగర్‌లో మా ఫ్యాక్టరీవద్ద ఉన్న వివిధ వస్తువులను ఈ క్రింది షరతుల మీద రవాణాచేయుటకుగాను సీల్డు టెండర్లు కోరబడుచున్నవి.

1. ఒక సంవత్సరమునకు కాంట్రాక్టు ఇవ్వబడును. అన్యోన్య సమ్మతము మీద ఈ గడువును పొడిగించుటకు అవకాశము గలదు.
2. ట్రక్కునకు 3 1/2 టన్నుల కనీసపు బరువు చొప్పున ఒక మైలు ఒక టన్ను పునాదిమీద మీరు ఇచ్చే కొటేషను ఆధారపడి యుండవలెను.
3. మా ఫ్యాక్టరీ వద్ద ఉన్న ట్రక్కులన్నియు అన్యోన్య సమ్మతమువల్ల నిశ్చయింపబడే ధరలకు కంట్రాక్టరు కొనవలెను. మరియు ఇప్పుడు ఉన్న డ్రైవరు, క్లీనర్లలను వీలయినంతవరకు తన పనిలోనికి తీసుకొనవలెను.
4. వెయిటింగ్ చార్జీలు ఇవ్వబడవు.

టెండర్లు ఈ క్రింద సంతకము చేసిన వారికి 20-4-56 తేదీన గాని లేక అంతకు ముందుగాని అందచేయవలెను.

పూర్తి టెండరు గాని లేక అందులో కొంత భాగము గాని అంగీకరించుట లేక నిరాకరించే అధికారము మాకు కలదు. మరియు వ్యవహారము ఉత్తర ప్రత్యుత్తరముల ద్వారా నిర్వహించవలెను.

ఆబిడ్ రోడ్. మేనేజింగ్ ఏజంటు
హైద్రాబాద్. నిజాంసుగర్ ఫ్యాక్టరీ లిమిటెడ్.

Edited printed Published by N. Narotham Reddy, M.A. at the Golkonda publications Ltd Hyderabad

నేటి రాత్రి నేటి రాత్రి
నరసు స్టూడియోస్
'భక్తరామదాసు'
(తెలుగు)
డైరెక్షన్: వేదాంతం రాఘవయ్య.
సంగీతము: రాజేశ్వరరావు.
తారలు:- * నాగేశ్వరరావు * సావిత్రి
* రేలంగి * సి. ఎస్. ఆర్. * చలం * గిరిజ
* గుమ్మడి * సీత మున్నగు వారు.
సాగర్ ప్యారడైజ్ మార్కండేయ
హైద్రాబాద్. [ఎయిర్ కండిషన్డు] సికింద్రాబాద్. వరంగల్.
రాజశ్రీ రిలీజ్. నేడు 3 ఆటలు: 2-30, 6-0 మరియు 9-30 గం॥
Cima

నేటి రాత్రి నేటి రాత్రి
భరతభూ వారాతి...
పురుషుని జీవితమును నాశము చేయుటకు సిద్ధపడిన స్త్రీ యొక్క సాహస గాథ.
చింతామణి
(తెలుగు)
వినోదకరమయిన సంగీతములో నిండిన చిత్రము.
తా॥ భానుమతి, ఎన్. టి. రామారావు, రేలంగి, రంగారావు, జమున, గుమ్మడి.

దీపక్ మహల్
హైద్రాబాద్.
అజంతా
సికింద్రాబాద్.
రాజరాజేశ్వరి
వరంగల్.
ఆసియా ఫిలిమ్ కార్పొరేషన్ రిలీజ్.
Cima.